నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

బల్దియాలో ప్రజావాణి..

● 63 వినతులు స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈసందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా మొత్తం 63 వినతులను స్వీకరించారు. ఈకార్య క్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర బయలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓలు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్‌ఛార్జ్ సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఆసరాగా నిలిచే కార్యక్రమాలు చేపట్టండి

● వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ- పర్వతగిరి



తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు బొకేలు, శాలువాలతో కాకుండా విద్యార్థినివిద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను ఉదాహరణకు బుక్స్, ప్యాడ్స్, పెన్స్, పెన్సిల్స్ తదితర వస్తువులను తీసుకొని వచ్చి శుభాకాంక్షలు తెలియజేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. అలాగే వివిధ ప్రాంతాలలో జన్మదిన వేడుకలు నిర్వహించేవారు కేకులు కట్ చేయకుండా పేద ప్రజలకు ఆసరాగా నిలిచే లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సోమవారం ఎమ్మెల్యే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

● కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నల్లబెల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నానెబోయిన రాజారాం అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలలో పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జ్ఞానబోయిన రాజారం అన్నారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్పంచ్‌లు ఉన్నంతకాలం అన్ని గ్రామాలలో అభివృద్ధి పేరిట అనేక పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, గ్రామ అభివృద్ధి పనులు, అంతర్గత రోడ్ల నిర్మాణాలు అనేక సంక్షేమ పనులను చేపట్టి అభివృద్ధి చేసినప్పటికీ ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా సమయపాలన చేయడం సరైంది కాదని, వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఐదు పీఏసీఎస్‌లకు ప్రత్యేకాధికారుల నియమాకం

నవతెలంగాణ-నర్సంపేట

వివిధ అవినీతి, అవకతవకల ఆరోపణలు ఎదుర్కొన్న సొసైటీలకు ప్రత్యేక అధికారులను నియామకం చేయడంపై చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా పీఏసీఎస్‌ల పాలకవర్గాలకు కిందటి నెల ఫిబ్రవరి 15న పదవీకాలం ముగిసింది. ఎన్నికల నిర్వహించనందున ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు చైర్మన్‌ల పదవీ కాలం పొడిగించింది. నర్సంపేట డివిజన్‌లోని ఐదు సొసైటీలలో చైర్మన్‌లు వివిధ అవినీతి, అవకతవకల ఆరోపణలు ఉండి విచారణలు ఎదుర్కొన్నారు. వారి పదవీ కాలం పొడిగించకుండా ప్రత్యేక అధికారులను నియమాకం చేశారు. ఈమేరకు జిల్లా సహకార అధికారి డివిజన్‌లోని చెన్నారావుపేట సొసైటీకి ప్రత్యేక అధికారిగా వెంకటేశ్వర్లు, నెక్కొండ సొసైటీకి కీర్యా నాయక్, ఖానాపూరం సొసైటీకి రవికిరణ్, దుగ్గొండి మండలం నాచినపల్లికి విజయ్ భాస్కర్‌రెడ్డి, నల్లబెల్లి సొసైటీకి రాజులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. సోమవారం వారు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను స్వీకరించారు. కాగా మరో ఆరు నెలల పాటు సొసైటీలకు ఎన్నికలు లేనట్టేనని స్పష్టమవుతుంది. ఇదిలా ఉంటే ఈఐదు సొసైటీలలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ వేగవంతంగా చేపట్టి నిగ్గు తేల్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి ఆరోపణలు రుజువు కాకముందే చైర్మన్‌లను బాధ్యులుగా పేర్కొనడం సరైంది కాదని, ఇది ముమ్మాటికీ రాజకీయ కోణంలో అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పదవీకాలం పొడిగించకుండా అడ్డుకున్నారనే విమర్శలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

కార్మికులకు రూ.వెయ్యి పెంచి ఇవ్వాలి

● ప్రజావాణిలో వినతిపత్రం

నవతెలంగాణ-వరంగల్



గత ప్రభుత్వం 2023 మేడే కానుకగా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.వెయ్యి పెంచడం జరిగింది. అట్టి రూ.వెయ్యి ఒక శానిటేషన్ కార్మికులకు మాత్రమే పెంచిస్తున్నారు. మిగిలిన విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు ఇవ్వడం లేదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం వాటర్ సప్లై కార్మికులకు సైతం రూ.వెయ్యి పెంచి ఇవ్వాలని కోరారు. పెరిగిన నిత్యవసర ధరలకు కుటుంబ పోషణకు భారంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ జేఏసీ అధ్యక్షులు కొత్తకొండ శ్రీను, ప్రధాన కార్యదర్శి రాణాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు కుమార్, రవి, కిషోర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట ఎస్సారెస్పీ కెనాల్‌కి నీరందించాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట



శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాలువ ద్వారాసాగు నీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించి నిరందించాలని విజ్ఞప్తి చేశారు. వర్ధన్నపేట మండలం ఇల్లందతో పాటు పలు గ్రామాలకు నీరు అందించాలన్నారు ఎస్ఆర్ఎస్ ఫేజ్-2 282 కాల్వకు నీరు వదిలినట్లయితే అకేరు వాగుకు నీరు వస్తాయని దీంతో 20 గ్రామాలకు నీరందుతాయని కనీసం ఐదు రోజులైనా వదలాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాదుల కాలువలో నీరు రావడంలేదని చెప్పారు. నవాబుపేట రిజర్వాయర్ నుంచి దేవరుప్పుల మండలం పాలకుర్తికి వస్తాయన్నారు. గతంలో వచ్చిన సాగునీరు ప్రస్తుతం రావడంలేదని తక్షణమే నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పడంతో మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి అధికారులతో మాట్లాడి తక్షణమే అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

కొమురయ్యకు అనిల్‌రావు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు దొనికి కొమురయ్య ప్రమాదవశాత్తూ కాలికి గాయమై వరంగల్ లోని లలిత హస్పటల్ చికిత్స పొందుతున్న క్రమం లో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయనకు మనో ధైర్యం కల్పించారు. ఆయనతో పాటు గరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

● కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదన కలెక్టర్ జి.సంధ్యారాణితో పాటు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 88 రాగా వాటిని సంబం ధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యలపై 23 దరఖాస్తులు జిల్లా వ్యవసాయ శాఖ 11, జీడబ్ల్యూఎం 2, డీసీఎస్‌వో 5 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేదో దరఖాస్తుదారునికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లేని ఎడల వచ్చిన దరఖాస్తు మళ్లీ మళ్లీ వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు గ్రీవెన్స్ పోర్టల్ లో ఉన్న వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణిలు, డీఆర్‌డీవో కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డీసీవో నీరజ, డీపీవో కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకేరు వాగుకు వెంటనే సాగునీరు విడుదల చేయాలి



● ఫోన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుకు ప్రభుత్వం స్పందించి సాగునీటిని విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సోమవారం ఆయన ఆకేరు వాగును పరిసర ప్రాంతాలను పార్టీ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సంబంధిత ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎండాకాలం కూడా చెరువులు మత్తడి పడేవని, కాంగ్రెస్ వస్తేనే కష్టాలు వచ్చాయన్నారు. ఈఆకేరు వాగు చెక్ డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని ఈచెక్ డ్యామ్ మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం, సోమారం జామస్థాన్‌పురం, మడిపల్లి, గుర్తూరు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయన తో పాటు బీఆర్ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపీపీ కమల పంతులు, మాజీ సర్పంచ్‌లు చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, బండి సంతోష్ కుమార్, ఆమడగాని రాజు యాదవ్, విజయ్, ఎంపీటీసీ మాడుగుల రాజు, నాయకులు ఆమ్లానాయక్, నరేష్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, పార్టీ గడ్డి యాకయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్‌గౌడ్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీఆంజనేయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దొంతి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ బొద్రాయి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు తల్లి బెజ్జంకి లక్ష్మి మరణించగా మృతదేహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, కోర్టు ఏజీపీ బండి శివ, కుసుమ చెన్నకేశవులు, సాయి కృష్ణ, డైరెక్టర్ మైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, డైరెక్టర్ దేవనబోయిన వీరస్వామి, ఈదునూరి ప్రభాకర్, షబ్బీర్, అన్వర్, వడ్డే సూర్యనారాయణ, మహమ్మద్ అప్జల్, కొత్తకొండ గణేష్, బండి ఐలయ్య తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు.

● బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు మాతృమూర్తి బెజ్జంకి వెంకటలక్ష్మి మృతదేహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ ఈదునూరి యాకయ్య, పట్టణ అధ్యక్షులు కొణిజేటి భిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, సీనియర్ నాయకులు గరికపాటి శ్రీనివాస్, యూత్ నాయకులు ఈదునూరి శ్రీనాథ్ పరామర్శించి సంతాపం తెలిపారు.

శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలో గల శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం ఆలయ అభివృద్ధి కమిటీకి గోపనపల్లి వాస్తవ్యులు కీ.శే. కాసు దూడయ్య- రామక్క జ్ఞాపకార్థం వారి కొడుకు కోడలు సాయిమల్లు-రాజమ్మలు ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం రూ.20,116లు విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన సూర మల్లేష్-స్వరూప దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి విరాళంగా రూ.5,116 అలాగే అదే గ్రామానికి చెందిన నాంపల్లి ప్రకాశం-విజయ దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి విరాళంగా రూ.5,116 అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులే ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్యాబోధనలు అందించారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన చెప్పడంలో పడుతున్న కష్టాలను స్వయంగా అనుభవించి వారి అనుభవాలను తోటి విద్యార్థులకు తెలియజేశారు. స్వయం పరిపాలన దినోత్సవంలో డీఈవోగా మీనాక్షి, కరస్పాండెంట్‌గా ఇర్ఫాన్, ప్రిన్సిపాల్గా లాస్య, వైస్ ప్రిన్సిపాల్‌గా రోహిత్, ఇతర 38 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, కరెస్పాండెంట్ మరియాదాసు, ఉపాధ్యాయులు కుమారస్వామి, సాంబమూర్తి, రాజేందర్, శేఖర్, సునీల్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమురయ్యకు నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దొనికి కొమురయ్య ప్రమాదవశాత్తు కాలుకు గాయం కాగా వరంగల్‌లోని లలిత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈక్రమంలో సోమవారంకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆయనకు మనో ధైర్యం కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కత్తుల వెంకన్న, వంగ సాయికష్ణ, కొమ్ము రమేష్, చీమల సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేసిన పార్టీ ప్రతినిధి బృందం

నవతెలంగాణ-వరంగల్



అమరజీవి అసెంబ్లీ టైగర్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తాడిత, పీడిత ప్రజల పక్షపాతి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ నుండి బహిష్కృతులైన వ్యక్తులు తమ బతుకు దెరువు కోసం కామ్రేడ్ ఓంకార్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేర్లను వాడుతున్నారని మిల్స్ కాలనీ ఎస్‌హెచ్‌ఓ వెంకటరత్నంకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంసీపీఐ(యూ) పార్టీ పేరుతో చరిత్రను వక్రీకరించి అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే ఊరుకోబోమని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) -ఎంసీపీఐ(యూ) ఉమ్మడి జిల్లా ప్రతినిధి బృందం ఎంసీపీఐ పేరుతో ఓంకార్ బీఎన్ రెడ్డిల చరిత్రను వాడుకుంటూ అప్రతిష్ట పాలు చేస్తున్న మోర్తాల చందర్‌రావు, సింగతి సాంబయ్య, లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, మర్రెడ్డి వెంకట్‌రెడ్డి, పానుగంటి నర్సయ్యల పై స్థానిక మిల్స్ కాలనీ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జ్ ఎంఈవోగా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-రాయపర్తి



రాయపర్తి మండల ఇన్‌ఛార్జ్ ఎంఈవోగా మమునూరి శ్రీధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈవోగా పని చేసిన నోముల రంగయ్య ఇటీవల పదవీ విరమణ పొందారు. దాంతో జిల్లా విద్యాశాఖ అధికారులు వర్ధన్నపేట ఎంఈవోగా పనిచేస్తున్న శ్రీధర్‌ను రాయపర్తి ఇన్‌ఛార్జ్ ఎంఈవోగా నియమించారు. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులకు ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అవగాహన పరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10లో 10 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశించారు. తదుపరి రిటైర్డ్ ఎంఈవో నోముల రంగయ్య, ఎంఆర్‌సీ సిబ్బంది అలువాల శ్రీనివాస్, జేరిపోతుల యాకయ్య, ఐత శ్రీను, కొండూరు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఎల్ల గౌడ్, ఇన్‌ఛార్జ్ ఎంఈవో శ్రీధర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు మూడురోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-నర్సంపేట

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు న్యాయమూర్తి మూడురోజుల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించినట్లు సీఐ డి.రమణమూర్తి తెలిపారు. ఫిబ్రవరి 26న, ఈనెల 1న నర్సంపేట పట్టణంలో వాహనాల తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన కల్లెపు అరవింద్, నర్సంపేటకు చెందిన వలబోతుల నాగరాజు అనే వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులను సోమవారం న్యాయస్థానం ముందు హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మినారాయణ ఈఇద్దరికి మూడురోజుల జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించారని చెప్పారు. ఈఇద్దరిని జైలుకు తరలించినట్లు సీఐ తెలిపినారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగల అరెస్ట్

● వివరాలు వెల్లడించిన ఏసీపీ అంబటి నరసయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట



తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్ప డుతున్న వ్యక్తులను ఆరా తీసి ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. సుమారు 5,86 వేల విలువగల 82 గ్రాముల బంగారు ఆభరణాలు, 200 గ్రాముల వెండి ఆభరణాలు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య వెల్లడించారు. వర్ధన్నపేట ఏసీపీ సర్కిల్ కార్యాలయంలో ఏసీపీ అంబటి నరసయ్య నిందితుల వివరాలను వెల్లడించారు. జాడి శ్రీకాంత్ స్టేషన్‌ఘన్‌పూర్‌లోని చికెన్ సెంటర్‌లో రోజువారి కూలిగా పని చేస్తూ వచ్చిన నగదు తన జల్సాలకు ఖర్చు పెట్టాడు. డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనాలు చేసి జల్సాలు చేయాలని ఆలోచనతో జాడి శ్రీకాంత్ వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోగల పిరంగడ్డ ప్రాంతం లోని పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డాడన్నారు. మరో నిందితుడు కోడం గణేష్ తోడై పలుచోట్ల దొంగతనాలకు పాల్పడ్డారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పోలీసులు ఆరా తీసి ఎట్టకేలకు వారిని అరెస్టు చేసి దొంగలించిన సొత్తును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య తెలిపారు. ఈసమావేశంలో సీఐ శ్రీనివాస్ రావుతో పాటు ఎస్సై చందర్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

● మండల అధ్యక్షులు జాటోతు నివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదినం సందర్భంగా నేడు (మంగళవారం) పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పిలుపునిచ్చారు. మండలం లోని 33 గ్రామాల పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ, యూత్ కాంగ్రెస్ సభ్యులు, దేవస్థాన డైరెక్టర్లు, కిసాన్ సెల్ అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్ తదితరులు వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

IN THE COURT OF THE 1-ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S. NO. 1067 OF 2024

Between:
Amarachentha@Patiki Rita & another ...Plaintiffs
And
To Whom so ever it may concern & Others ...Defendants

NOTICE

To
Whom so ever it may concern

Please take notice that the Plaintiffs above named have filed the above suit to declare that they are the legal heirs of late Amarachentha Muralikrishna and late Amarachentha Pushpalatha and the said suit is stand posted to 24-03-2025 for appearance.

Therefore, if any person is having any objection, they may appear either in person or through an advocate before the Hon'ble Court on **24-03-2025 at 10:30 a.m.** next to answer the suit.

// By the order of the court //
B. RAJASHEKAR
Advocate for the Plaintiffs
Hanamkonda

IN THE COURT OF THE I-ADDL DISTRICT JUDGE AT WARANAGAL
E.P.NO. 707 OF 2022
IN
ARB NO. 122 OF 2016

Between:
Shriram City Union Finance Limited.. ...DHR
And
Vallala Naveen & and others ..JDR

Jdr. No.3) Thalluri Satyanarayana, S/o. Venkataiah, Occ : Police Conistable (Document Viewer) in PS Mills Colony, Khila Warangal of Warangal City.

Whereas DHR Company above EP for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you noties that you are to appear before this court in person or by a pleader on this **20th day of March 2025**, at 10.30 A.M. To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
NALLELLA SURENDER
NALLELLA SUHAS
Date:3.3.2025 **Advocate for Dhr.**

PUBLIC NOTICE

It is informed to the general public that my Client Smt. Puli Suma Latha, W/o. Jaya Ram Reddy informed that she had misplaced Orginal Regd. Sale Deed (Link) Doc. No.**266/1990**, dated: 05-03-1990 at SRO, Warangal (Rural) executed by Sadiq Ali Shaik in favour of Aktarunnisa Begum pertaining to the below mentioned Schedule of Property. If anybody found the above Documents same may be intimated / hand over the same to the below mentioned office. My Client further states that she wants to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my client will proceed with the same.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Open Place in Sy. No. 96, to an extent of 2-06 Acres, equivalent to 0-87 Hectors, Near H. No.2-5/1, situated at Oblapur Village P.W.D Road (Highway No. 202) Locality of Warangal Town, Athmakur Mandal, Jurisdiction of Sub - Registrar Warangal (Rural). District: Warangal and bounced by: East: Agri Land of D.Ravinder, West: Agri Land of Malhar Rao & Hinge Mahender, North: Agri Land of Thummalapalli Rama Rao, South: P.W.D Road (Highway No. 202).

Sd/- **P. Santosh Kumar**, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers,
Prakashnagar, Begumpet,
Secunderabad -16. Ph:09440067560

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT :HANUMAKONDA
I.A.No.740 of 2023
in
Unregistered A.S.No. of 2023

Between:
Tumuganti Sukanya & Another ...Petitioners/Appellants
And
Madishetti Uppalalah(Died) & (7) Others ...Respondents

To
R3-Nirmala Devi, W/o Surender Rao, age aged 56 years, Doc: Household, R/o H.No.2-5-12, Subedari, Hanumakonda

NOTICE

Please take notice that the above named Petitioners/Appellants filed the above appeal and I.A., challenging the Lower Court judgement and the said I.A. is posted on 13-03-2025 for your appearance.

Therefore you are required to be appeared before the Hon'ble Court on 13-03-2025 at 10:30 a.m., either in person or through an Advocate to answer the I.A., failing which you will be set exparte and orders will be passed on the basis of material available on case records.

(By the Orders of the Hon'ble Court)
(P.MURALIDHAR)
Advocate-Hanamkonda

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాలయాలు విజ్ఞాన బండాగారాలు అయ్యాయి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో గురుకుల విద్యాలయాలు విజ్ఞాన భాండాగా రాలుగా మారాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుడెప్పహడ్ పెద్దాపూర్ మహాత్మజ్యోతిరావు పూలే వసతి గృహంలో వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, విద్యుత్ లైట్లు, వాటర్ మోటర్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆస్తులు పిల్లలే అని తల్లిదండ్రుల ఆశయాలకు పునాదులు మీరే అని వారి ఆశయాలకనుగుణంగా చదువుకొని నెరవేర్చే బాధ్యత మీదే అని అన్నారు. పట్టుదలతో ఉపాధ్యాయుల సూచనలతో ముందుకు పోతూ మంచి భవిష్యత్తును ఎంచుకోవాల్సిన దశ అన్నారు. మహిళా సాధికారితకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని, అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని,మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడి ఉన్నత స్థాయిలో ఉండేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు భవనాలల్లో ఉన్న గురుకుల పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరకాలలో మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలా పురం రమేష్, సిఐ ఆర్.సంతోష్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఓ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-సుబేదారి

సమీకృత కలెక్టరేట్ ఆవరణలో రెండవ అంతస్తులో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాల యంను కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉండటం వలన అందరికీ అనుకూలంగా ఉంటుందన్నారు. డి ఎం హెచ్ ఓ నాయకత్వంలో ప్రోగ్రాం అధికారులు ,సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ.అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్మోహన్ రావు, పిఓడిటి డాక్టర్ కె.లలితాదేవి, జిల్లా టీబి నియంత్రణాధికారి డాక్టర్ హిమబిందు ,ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్,అడ్మినిస్ట్రేటివ్ అధికారి కె రాజేష్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగూర్లకు అభినందనలు



నవతెలంగాణ-పరకాల

హనుమకొండ, వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ంగా ఎన్నికైన నాగూర్ల వెంకన్నకి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకన్నని శాలువాతో ఘనంగా సత్కరించారు.

నాగూర్లను సన్మానించిన వరికెల ...

వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ సీడ్ డీలర్స్ జిల్లా అధ్యక్షులుగా నాగూర్ల వెంకటేశ్వర్లు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, సురావు బాబురావు, గూండా సత్యనారాయణలు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

టీబీసీ చర్చ్ స్టేజికి రేకుల బహూకరణ

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో గల టీబీసీ చర్చికి పాస్టర్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో పెంచాల మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడైన మెంతుల రాజు టీబీసీ చర్చి స్టేజికి రేకులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మెంతుల రాజు,పాస్టర్ రెవరెండ్ జాన్సన్, సంఘ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటా : చల్లా

నవతెలంగాణ-దామెర

మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన గ్రామ బిఆర్ఎస్ నాయకులు ముత్యాల గణేష్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా గణేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మతుల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ కళాజాత



నవతెలంగాణ-వేలేరు

జాగతి పోలీస్ కళా బందం ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో 7 గంటల నుండి రాత్రి 9:50 గంటల వరకు వేలేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాలపల్లి గ్రామంలో చదువు,రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, బాల కార్మికులు, హ్యూమన్ ట్రాఫికింగ్, భరోసా, సిసి కెమేరాలు, గుట్కా, గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ముసలి తల్లి తండ్రులను సక్రమంగా చూసుకోవాలని, తదితర అంశాలపై పాటల ద్వార సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తూ 1930 సైబర్ టోల్ నంబర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వేలేరు ఎస్ఐ ఎ.సురేష్, పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళాబందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ విలియమ్, సిబ్బంది వెంకటేశ్వర్లు , శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ నెల 8న జాతీయ మెగా లోక్ అదాలత్

నవతెలంగాణ-వేలేరు

ఈ నెల 8న నిర్వహించనున్న మెగా లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ బానోతు కిషన్ తెలిపారు. ఈ నెల 8న 4వ అడిషనల్ జెఎఫ్‌సీఎం హన్మకొండ కోర్టులో 'జాతీయ మెగా లోక్ అదాలత్' ఉందన్నారు. ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని వేలేరు స్టేషన్ కు రావాలన్నారు. 4 వ అడిషనల్ జెఎఫ్‌సీఎం హన్మకొండ కోర్టులో హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 8712685128 లో సంప్రదించవచ్చన్నారు.

జిడబ్ల్యూఎంసి పరిధిలో తాగునీటి కష్టాలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో సోమవారం ఉదయం మున్సిపాలిటీ సిబ్బందినీ ఐదు రోజులుగా నల్లా రావడంలేదని ఇబ్బంది పడుతున్నామని డివిజన్ ప్రజలు ప్రశ్నించారు. పైపులు పగిలాకా రెండు మూడు రోజులు త్రాగునీరు రాదని అధికారులు తెలిపినారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించగలరని డివిజన్ ప్రజలు విజ్ఞప్తి చేసారు.

సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మహిళలు సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి సెంటర్ లీగల్ అడ్వైజర్ శ్రీదేవి అన్నారు. మండలంలోని రాజుపల్లి గ్రామంలో సోమవారం మహిళలకు సఖి సెంటర్ అందిస్తున్న సేవలను మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన కలిగి ఉండాలని, సఖి సెంటర్ 4గంటల పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కర్ అనూష, వినో అధ్యక్షురాలు అరుణ, వినోసి సరిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పరీక్షలు సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

- టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-నక్కలగుట్ట

మార్చి, ఏప్రిల్ పరీక్షల సమయమని విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశించారు. నక్కలగుట్ట విద్యుత్ భవన్‌లో సోమవారం సంస్థ సీఎండీ, డైరెక్టర్లు, సీఈలు, నోడల్ అధికారులతో 16 సర్కిళ్ల ఎస్ఈలు, డిఈలు, ఏడీఈలు, ఏఈలతో వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందున్న వేసవి కాలానికి అనుగుణంగా చేపట్టాల్సిన ఇంటర్ లింకింగ్ పనులు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ఈలను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఉండేటట్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, సదర్ లాల్, మధుసూదన్, తిరుపతిరెడ్డి, సీఈలు తిరుమల్ రావు, రాజు చౌహన్, అశోక్, బీకంసింగ్, వెంకటరమణ, జీయంలు అన్నపూర్ణ , నాగ ప్రసాద్ , శ్రీనివాస్, సత్యనారాయణ , మల్లికార్జున్ , కృష్ణ మోహన్ , వేణు బాబు , డిఈ అనిల్ కుమార్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ అభివృద్ధి

- త్వరలో టూరిజం హబ్ గా వరంగల్
- పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు ?
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా హమమకొండ డిసిసి భవన్ నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎంపీ కడియం కావ్య , మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సహచర ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఎంపీ, ఎమ్మెల్యేలతో కలసి వరంగల్ ఎయిర్ పోర్టు అనుమతులు తీసుకరావడం కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్ పంపిణి చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపిందన్నారు.10 సంవత్సరాలల్లో సిటిలో అండర్ డ్రైనేజ్ తీసుకురాని మీరు ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వారు ఎయిర్ పోర్ట్ తీసుకు వచ్చిన్రు అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు. పది సంవత్సరాలు బిజెపి మరియు ఆర్ఎస్ ప్రభుత్వం కలిసి అధికారంలో ఉండి ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకు రాలేదో ముందు జవాబు చెప్పండి వరంగల్ నగర అభివద్ధిలో పదేళ్లలో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న సెంట్రల్ జైలు ను కొలగొట్టి కమిషనల కోసమే 24 అంతస్తుల భవనంతో ఆసుపత్రి పనులు నిర్మాణం చేస్తోంది.ఇప్పుడు కాజీపేట్ కు రైల్వే డివిజన్ తేవడానికి ఢిల్లీ వెళ్తున్నాం.యిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ను సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసి మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉందిఆభూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్టుమెంట్ ఇన్సులేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది అన్నారు.నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్టు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేసి పెట్టుబడిదారులను సకల సౌకర్యాలు కల్పిస్తడం తో సౌత్ కొరియా దేశం నుంచి పెట్టుదారులు పెట్టేందుకు వస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమం లోజిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల రఘుపాల్ రెడ్డి పీసీసీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్ నర్సింహా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, రహీ మున్నిసా బేగం, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. సోమవారం కాజీపేట ఫాతిమానగర్ లో హన్మకొండ జిల్లా కమిటీ చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడితో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు.

ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ,జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కొలుపుల వివేకానంద, బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల టీవీ రాజు,గోపాల్, నాయకులు ఐలయ్య, దామెర వెంకటేష్, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి రెండో రాజధానిగా ఫ్యూచర్ సిటీగా వరంగల్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

త్వరలో వరంగల్‌లో విమానాశ్రయం నిర్మాణం , కాజీపేట రైల్వే డివిజన్ హెూదా, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం, కాజీపేటలో బస్టాండ్ నిర్మాణం, అండర్ డ్రైనేజీ నిర్మాణం, హైవేల వెంట పారిశ్రామిక కారిడార్లు,గీసుకొండ లో మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం, కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి కొత్త లైన్ల నిర్మాణం, ట్రై సిటీస్ ని కలుపుతూ ప్రధాన రహదారుల బ్రిడ్జి ల నిర్మాణం మడికొండలో వేలకోట్లతో ఐటి పార్కుల నిర్మాణం , అన్ని రంగాల వ్యాపారానికి అనుకూలం, మాస్టర్ ప్లాన్ అమలు, స్మార్ట్ సిటీ నిధులు మంజూరు, మొదలగు మౌలిక వసతుల సౌకర్యాలతో ఎడ్యుకేషన్ హబ్ గా, మెడికల్ హబ్ గా, ఐటీ హబ్ గా, ఆధ్యాత్మిక హబ్ గా ,పర్యాటక హబ్ గా, ఎంప్లాయిమెంట్ హబ్ గా విరాసిల్లుతూ అనేక మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉన్న ఓరుగల్లు మహానగరం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి రైల్ మార్గం, రోడ్డు మార్గం ,త్వరలో ఎయిర్పోర్ట్ ద్వారా వివిధ ప్రాంతాలకు చేరుకునే అవకాశము అదే విధంగా ఉత్తర తెలంగాణకు మణిహారంగా ఉన్న వరంగల్‌లో నెమ్మదిగా పుంజుకుంటున్న రియల్ వ్యాపారం నిర్మాణరంగం, పెరుగనున్న భూముల, అపార్టెంట్ల ధరలు. అభివద్ధిలో హైదరాబాద్ తో పోటీ పడుతున్న వరంగల్లు అందరి చూపు వరంగల్ వైపు.

ట్రై సిటీస్ లో పెరగనున్న భూముల అపార్ట్మెంట్ల ధరలు :

బిల్డర్ కాచర్ల ఉమాపతి



స్థిరాస్తులపైన పెట్టుబడులు భవిష్యత్ తరాలకు నిధి లాగా మారుతుందని ముందు చూపుతో అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగపరచుకోవాలన్న హరిహర అసోసియేట్స్ బిల్డర్ కాచర్ల ఉమాపతి.

పాఠశాలల్లో సంస్కార వికాస శిక్షణ



నవతెలంగాణ-సుబేదారి

నవంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2005 వరకు 45 పాఠశాలల్లో సంస్కార వికాస శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు గోపాలపురం, హనుమకొండ సీని యర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ తెలిపారు. 45 పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమ వివరాలను ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగ్స్‌తో సమర్పించారు. ప్రధానంగా విలువలతో కూడిన విద్య, జీవన నైపుణ్యాలు, కౌమార విద్యపై దష్టిసారించినట్లు చెప్పారు. సోమవారం కలెక్టర్, డీఈఓలు ఈ నాలుగునెలల కార్యక్రమాల నిర్వహణ తీరు గురించి తెలపడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒక అమూల్యమైన సందేశాన్ని సీనియర్ సిటీజన్స్ తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. డిఈఓ మాట్లాడుతూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకారి అన్నారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ కార్యక్రమ నిర్వాహకులు, తేరాల యుగందగర్, మోటివేషనల్ స్పీకర్ కజాంపురం, మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్ష్మినారాయణలను శాలువాలతో సన్మానించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-దామెర

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలపల్లి, దమ్మన్నపేట గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కార్యకర్త రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని తెలుపుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు 6 గ్యారంటీలలో గహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను వివరిస్తూ ప్రజల్లో కాంగ్రెస్ పట్ల చైతన్యం తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, దండు విజేందర్, కూనమల్ల రవీందర్, దుబాసి రాజేందర్, సోప్పరి రాజేష్ తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు నగదు పురస్కారం



నవతెలంగాణ-నయీంనగర్

గత రెండు సంవత్సరాలు మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన పరకాల ఏసిపి సతీష్ బాబుతో పాటు శాయంపేట సీఐ రంజిత్‌లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండేళ్ల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్ధురాలి హత్యకేసులో నిందితులు పట్టుకోవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు, పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచి పోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీఐ రంజిత్ అప్పగించడం జరిగింది. దీనితో పరకాల ఏసీపీ పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు అభరణాల కోసం అదే గ్రామానికి చెందిన ఇంటి రాజిరెడ్డి, హత్య గురైన వృద్దురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తులో బయట పటడంతో వృద్ధురాలని హత్య చేసిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉండి పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈహత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కబరిచిన పోలీస్ అధికారులను, పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేసారు. కార్యక్రమములో డిసిపి రవీందర్ పాల్గొన్నారు.

పీఎం, సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానాయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు అభినందనలు తెలిపుతూ సోమవారం కాజీపేటలో వారి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కలమాల మహేందర్,సరస్వతి,రాఘవ,సమ్మయ్య, వినయ్, అబ్బు, కార్తీక్, పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే సీఎం లక్ష్యం



నవతెలంగాణ-పరకాల

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకష్ణ అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని 7,8,9 వార్డుల కార్యకర్తల విస్తతస్థాయి సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంగిరేణిగూడెంలో పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేణి గూడెం గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ పి సునిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగ డాక్టర్ సునిల్ మాట్లాడుతు పశువులకు గర్భకోశవ్యాధుల నివారణ నిమిత్తం లింగనిర్ధారిత వీరంతో కత్రిమ గర్భదారణ చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు వద్ధి చెందుతాయని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 29 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగ మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రు సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

నవతెలంగాణ-పరకాల

ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలు ఈనెల 5న బుదవారం ఉదయం 11 గంటలకు పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయడం జరుగుతుందని ఆసక్తి కలిగినవారు 50శాతం డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనవచ్చుని పరకాల ఎక్సైజ్ సిఐ పి.తాతాజీ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం మార్చి 4, 2025

ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసిన అధికారులు

ముగ్గు పోసి ప్రారంభించిన ఎంపీడీవో అనిత



నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకుని గ్రామ సభ ద్వారా ఎంపికై సొంత ఇంటి స్థలం కలిగిన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఎంపీపీడీఓ అనిత ముగ్గు పోసి ప్రారంభించారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారు కొలుగూరి ప్రియాకం ఇంటి నిర్మాణం కోసం ఎంపీడీవోతో పాటు హౌజింగ్ పీడీ లోకిలాల్, ఏఈ రాజలింగు, ఎంపీవో సురేష్ హాజరై ముగ్గు పోశారు. అనంతరం ఎంపీడీవో అనిత మాట్లాడుతు సొంతింటి స్థలంలో ముగ్గు పోసే సమయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం ఉండదని, పునాది పూర్తయిన తర్వాత మొదటి విడతలో లబ్ధిదారుడు ఖాతాలో ప్రభుత్వం లక్ష రూపాయలు జమ చేస్తుందని తెలిపారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సుధాకర్



నవతెలంగాణ-తాడ్వాయి

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం అని కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, కరాటే మాస్టర్ నాలి స్వామి అన్నారు. మేడారంలో ఏడో రాష్ట్రస్థాయి చోటు ఖాన్ కరాటే చాంపియన్షిప్ పోటీల్లో-2025 పోటీల్లో కాటాపూర్ విద్యార్థులు మొదటి బహుమతి జి నందుప్రియ, ద్వితీయ బహుమతి వై రక్షిత, ఎండీ అప్సరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని సోమవారం కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే శిక్షణ పొందడం వల్ల ఆత్మరక్షణతో పాటు శారీరక ధృడత్వం చేకూరుతుందన్నారు. పాఠశాల తరపు నుండి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్ (కోచ్)లను అధ్యాపక బృందం అభినందించారు.



పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-చిట్యాల

కాకతీయుల కాలంనాటి పురాతన ఆలయాల అభివృద్ధి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని ఒడితల గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్టాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ధ్వజస్తంభాల ప్రతిష్టాపన మహోత్సవంలోకాంగ్రెస్ నేతలతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేణుగోపాలస్వామి, రామలింగేశ్వరస్వామి, బద్ది పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఒడితల గ్రామంలోని కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తాననిహామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను భక్తులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కాంగ్రెస్ నాయకులుదొడ్డి కిష్టయ్య, కామిడి రత్నాకర్‌రెడ్డి, బుర్ర లక్ష్మణ్, రాజ కొమురు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్లకు బంగారు అభరణాలు బహూకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు రూ.లక్షా21వేల విలువైన రెండు బంగారు గొలుసులను గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి జగన్‌మోహన్‌రావు-ఉదయలక్ష్మీ దంపతుల కూతురు, అల్లుడు అమెరికాలోని కాలిఫోర్నియా షానోజ్‌లో నివాసం ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణ శిల్పాచౌదరి దంపతులు సోమవారం స్వామివారికి అమ్మవారికి బహుకరించారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం బంగారు అభరణాలను స్వామివారికి అమ్మవారికి అలంకరించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి బంగారు అభరణాలు అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ఎన్కపల్లి గ్రామానికి చెందిన కాపుల శ్రీశైలం ఇంట్లో నిషేధిత గుడుంబా అక్రమంగా విక్రయిస్తున్నాడని మహదేవపూర్ ఎస్సైకి నమ్మదగిన సమాచారం రాగా, వెంటనే ఎస్ఐ కే పవన్‌కుమార్ తన సిబ్బందితో కలిసి శ్రీశైలం ఇంట్లో తనిఖీ చేయగా పది లీటర్ల నిషేధిత గుడుంబా దొరికింది. వెంటనే గుడుంబాను స్వాధీనపరచుకొని, పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రవి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. సోమవారం మృతుడు బండారు రవి యాదవ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. రవి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ మండల నాయకులు చిగురు మామిడి కుమారస్వామి, సుధనబోయిన ఓం ప్రకాష్, పత్తి తిరుపతి, చిగురు మామిడి రాజు ఉన్నారు.



ఎరువులు, పురుగు మందుల దుకాణం ప్రాంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో సోమవారం రాజరాజర్శ్వర ఎరువులు, పురుగుల మందుల దునాణాన్ని తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరసమైన ధరలకే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని దుకాణ నిర్వాహకుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ, మాజీ సర్పంచ్‌లు సిద్ధి లింగమూర్తి, భద్రపు సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ కొండూరు మమత,కటకం శ్రీనివాస్, నిర్వాహకుడు అయిత సాయికుమార్, రైతులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతరం పర్యవేక్షించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం, నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాలల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకుప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఈఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్ల విద్య శాఖ అదికారి రాజేందర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు రోజుల ఇండక్షన్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అన్ని వత్తుల కన్నా చాలా గొప్పదైనదని మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, నూతనంగా ప్రభుత్వ సర్వీసులోకి వచ్చారని నవసమాజ నిర్మాణంలో విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పిల్లలకు ప్రాథమిక స్థాయిలో చదవడం రాయడం లెక్కించడం వంటి ప్రక్రియలు సాధించేలా విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. విద్యార్థులను మౌలిక భాష గణిత సామర్థ్యాలను సాధించేలా విద్యార్థులు గణిత చతుర్విధ ప్రక్రియలు సాధించేలా అభ్యసన ఫలితాలను సాధించే దిశగా బోధన వ్యూహాలు ఉండాలన్నారు. బోధనలో సాంకేతికతను ఉపయోగించడం ద్వారా సమర్థవంతంగా విద్యార్థులకు బోధించవచ్చునని, విద్యా ప్రమాణాల ఆధారంగా బోధన కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ పాల్గొన్నారు. విషయ నిపుణులుగా రామయ్య స్వామి, మధుసూదన్, రఘునందన్, శ్రీకాంత్, గణేష్ మల్లికార్జున్, ఈశ్వర్ వీరితో పాటు జిల్లాలో 143 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నకోడెపాకలో వెల్లివిరిసిన బాల్య స్నేహం

ఘనంగా 'అ'పూర్వ విద్యార్థుల సమ్మేళం



నవతెలంగాణ-రేగొండ

దాదాపు 22ఏండ్ల కిందట వారంతా ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. సోమవారం తిరిగి అదే పాఠశాలలో కలుసుకుని నాటి మధు జ్ఞాపకాలను నెమరువేసుకుని పంచుకున్నారు. దాంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండలం చిన్నకోడెపాక జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణం ఆనంద పరవశంతో నిండిపోయింది. ఆ పాఠశాలల్లో 2002-2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ కుటుంబ సభ్యుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆనాటి రోజులను, జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో, స్కూలుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు వారు చేస్తున్న వృత్తి, కుటుంబ వివరాలు ఒకరికొకరు పంచుకొని రాబోయే రోజుల్లో తామంతా ఒకే కుటుంబంలా ఉండాలని, ఏ స్నేహితుడికి కష్టమొచ్చినా అందరం భరోసా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ పూర్వవిద్యార్థుల సమ్మేళనం పాల్గొన్న గురువులు ఆనాడు చదువు నేర్పితే ఈరోజు జీవిత పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు సాంబలింగాచారి, నరేందర్‌రెడ్డి, యాదగిరి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జితేందర్, దేవేందర్‌రెడ్డి, సురేష్, యాసీన్, సత్యనారాయణ, కొమురరెడ్డి, కుమారస్వామి, లక్ష్మితో పాటు ఆనాటి అటెండర్ భాస్కర్‌తో పాటు పూర్వ విద్యార్థిని విద్యార్థులు బొట్ల చక్రపాణి, సుధాకర్, బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థులంతా పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

విద్యార్థులు సకాలంలో హాజరు కావాలి

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



నవతెలంగాణ-ములుగు

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు 3793 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 10పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు.పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ పాల్గొన్నారు.

మంగపేట : మండల కేంద్రంలోని ఎక్కటి సరోజనిశేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయినట్టు కళాశాల అధ్యాపకులు తెలిపారు. మొదటి సంవత్సరానికి చెందిన 118మంది విద్యార్థులు తెలుగు హిందీ పరీక్షలను రాయబోతున్నారని 6వ తేదీన సెకండ్ ఇయర్ విద్యార్థులు 96మంది పరీక్షలకు హాజరవనున్నారని తెలిపారు. మొత్తం 214 మంది విద్యార్థులు ఈ పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయబోతున్న నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లను చేశారు.

జాతీయ మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

మిర్చి క్వింటాల్‌కు రూ.20వేల మద్దతు ధర ప్రకటించాలి

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ సాంబశివరెడ్డి



నవతెలంగాణ-మంగపేట

దేశవ్యాప్తంగా మిర్చి రైతులను ఆదుకునేందుకు "జాతీయ మిర్చి బోర్డు" ఏర్పాటు చేసి క్వింటాల్ ఎండు మిర్చికి ఇరవై వేల రూపాయల కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించాలని జాతీయ మిర్చిటాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. సోమవారం సోమశివరెడ్డి మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నేరుగా రైతుల నుండి మిర్చిని కొనుగోలు చేయాలన్నారు. గడచిన పది రోజులుగా మిర్చి ధర భారీగా పతనం కావడం విచారకరమని, జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో మిర్చి రైతుల సమస్యలు తెలుసుకుని వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, స్పైసెస్ బోర్డు అధికారులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం మార్చి మాసంలో మిర్చి ధర పెరగవచ్చునని కేంద్ర వాణిజ్య శాఖ అంచనా వేస్తోందని అన్నారు. ఎకరా మిర్చి సాగుకు సుమారు రూ" మూడు లక్షల వరకు పెట్టుబడి వ్యయం అవుతుందని మార్కెట్లో క్వింటాలుకు పదమూడు వేల లోపు మాత్రమే ధర లభించడం వల్ల ఆర్థికంగా అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర తమిళనాడు కర్ణాటక చత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో మిర్చిని పెద్ద ఎత్తున సాగు చేస్తున్నందున కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన జాతీయ పసుపు బోర్డు తరహాలో వరంగల్ కేంద్రంగా "జాతీయ మిర్చి బోర్డు" మంజూరు చేయాలని మిర్చి బోర్డు ద్వారా మిర్చిసాగుకు అవసరమైన అనేక రకాల రాయితీ పథకాలను అమలు చేయాలని కోరారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం, గవర్నర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. మిర్చి రైతుల సమస్యలు, మార్కెట్ ఒడిదుడుకులపై ఇప్పటికే జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మూడు పర్యాయాలు తన నివేదికను భారత ప్రభుత్వం కామర్స్, ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖకు అందజేసిన విషయాన్ని సాంబశివరెడ్డి గుర్తు చేశారు.

పసి పాప మృతిపై వైద్య బృందం సందర్శన

బాధిత కుటుంబ సభ్యులకు బెదిరింపులు

ఇరువర్గాల మధ్య వాగ్వాదం

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం గుడిసెవాసుల కాలనీలో సోమవారం గోగు బాలకృష్ణ, భారతి దంపతుల పసి పాప జ్వరం నిమ్ముతో మరణించిన సంఘటనపై జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు పాప ఇంటి కుటుంబ సభ్యులను వాజేడు మండల వైద్య బృందం సందర్శించి వివరాలు సేకరించారు. వివరాలు సేకరించే క్రమంలో బాధిత కుటుంబ సభ్యులను మీరెందుకు పత్రిక విలేకరులకు మాపై కంప్లైంట్ చేశారని, మీరు ఎక్కడి నుండి వచ్చారని, ఇక్కడ ఎందుకు ఉంటున్నారని, గుడిసెవాసులకు ఇంజక్షన్లు మందులు ఇవ్వమని, అవసరం అయితే తమపై కేసులు పెట్టుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడగా, చుట్టుపక్కల గుడిసెవాసులు ప్రతిఘటించి, వైద్య బృందాన్ని నిలదీశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. చేసేదేమీ లేక వైద్య బృందం వెనుదిరిగి వెళారు.



గోవులను అక్రమంగా తరలిస్తున్న ముఠా అరెస్ట్

సీఐ, ఎస్సైలకు సన్మానం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

రెండ్రోజుల క్రితం గోవులను అక్రమంగా తరలిస్తున్న ముఠాను పట్టుకున్నందుకు స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్లను బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ గోవులను హిందువులు ఎంతో ఆరాధ్య దైవంగా పూజిస్తారన్నారు. అలాంటి మూగజీవులను కొంతమంది ముఠాగా ఏర్పడి దూర ప్రాంత వ్యాపారస్తులకు విక్రయించడానికి తరలిస్తున్నారని అన్నారు. మూగజీవాలను తరలిస్తున్న వాహనాలను స్థానిక పోలీసులు పట్టుకొని గోశాలలకు తరలించి తిరిగి వాటికి ప్రాణం పోయడం హర్షించదగ్గ విషయమన్నారు. సందర్భంగా వారిని పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం జిల్లా కౌన్సిలర్ నెంబర్ గద్దల హరిబాబు మండల ప్రధాన కార్యదర్శులు గద్దల ప్రణయ్ సంపత్ గాడిచర్ల రాజశేఖర్ ఎలకపల్లి శ్రీను రాకేష్ బుల్లె శ్రీను లోటపెట్టల అంజిత్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనకు అయ్యప్ప భక్తుల మాలధారణ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఏటూరు నాగారంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కొరకు మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప భక్తులు సోమవారం మాలధారణ చేపట్టారు. ఏప్రిల్ 16 ఉదయం 11గంటల 8 నిమిషాలకు అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన జరగనుంది. ప్రతిష్టాపన పూర్తయ్యేంతవరకు అయ్యప్ప భక్తులందరూ అయ్యప్ప సేవలో ఉండనున్నారు. మాల ధారణ చేపట్టిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు అల్లే శ్రీనివాస్, కోశాధికారి పర్వతాల లాలయ్య, గురుస్వాములు వసంత రమేష్, సత్యనారాయణ, బట్ట నరసింహారావు, మైనర్ రాజు, కార్తీక్, స్వామి, రంజిత్, సతీష్ తదితరులు ఉన్నారు.



కరాటే పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ-తాడ్వాయి

రాష్ట్రస్థాయి 7వ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు, షోటో ఖాన్ కరాటే అకాడమీ చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం మేడారంలో కరాటే పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలు పథకాలను సాధించారు. వీరిని సోమవారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని చందా నాగచైతన్య పి ప్రవళిక నందిని రక్షిత విద్యార్థిలకు బ్లాక్ బెల్ట్ సాధించి సర్టిఫికెట్లు పొందారు.ఈ సందర్భంగా మేడారం ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, కరాటే మాస్టర్ (కోచ్) చందా హనుమంతు మాట్లాడుతూ కరాటే చిన్న పొందడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరక ధృఢత్వం చేకూరుతుందన్నారు. పాఠశాల తరపు నుండి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కోచ్ చందాహనుమంతరావు, ఫిజికల్ డైరెక్టర్ చింత సతీష్, ఉపాధ్యాయులు కొక్కెర రమేష్, వార్డెన్ యాప సుమలత, గోల్డ్‌మెడల్, సిల్వర్ మెడల్ సర్టిఫికెట్స్ వచ్చినందుకు విద్యార్థులను అభినందిస్తున్నారు.

ఆధార్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం సరికాదు

నవతెలంగాణ-మంగపేట

ఆధార్ కేంద్రాల నిర్వాహణలో నిర్వాహకుల నిర్లక్ష్యం తగదని బీఆర్ఎస్ యువజన నాయకుడు నిమ్మగడ్డ ప్రవీణ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు మండలంలోని సుదూర గ్రామాల నుంచి ఆధార్ కార్డులో తప్పుల సవరణకు మండల కేంద్రానికి వస్తున్న ప్రజలకు ఆధార్ కేంద్రం నిర్వాహకులు అందుబాటులో లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మీ సేవ కేంద్రాలు నిర్వహిస్తున్న వారికి ఆధార్ కేంద్రాలను అప్పగించడం వల్ల పని ఒత్తిడితో రెండు కేంద్రాలను సక్రమంగా నడపలేక పోతున్నారని తెలిపారు. మండలంలో ఎంతోమంది చదువుకున్న నిరుద్యోగ యువకులు ఉన్నారని, వారికి ఆధార్ కేంద్రాలను అప్పగిస్తే సక్రమంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ విషయంలో సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఆధార్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కోరారు.

బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాలి

- 39వ రోజుకు చేరిన సీపీఐ(ఎం) దీక్షలు



నవతెలంగాణ-జనగామ

బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్ క్రాస్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 39వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలనుతెలంగాణ మహిళా సంఘం నాయకురాలు దేవరకొండ వేముల మౌనిక ప్రారంభించారు. ఈ దీక్షలో శాఖ కార్యదర్శి బోట్ల ఎలేంద్ర, గుండె శాలిని, గుంటుపల్లి సబిత, మహిళా సంఘం నాయకురాలు ముమ్మాడిరమా,బొద్దుల స్రవంతి, తాండ్ర భాస్కర్, ఎండి. షాహిని, ములుగురి శ్రీకాంత్, ఎండి.అద్నాన్, బిచ్చల లక్ష్మి తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజలకష్టాలను తీర్చాలన్నారు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఎంపీ, ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు స్పందించి అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి తక్షణమే మంజూరు చేయాలన్నారు. లేకుంటే జిల్లాలోని మహిళలను ఐక్యత చేసి ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు.

హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుకు దరఖాస్తులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2024 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంజూరు చేయబడిన ఇండియన్‌ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్ 2025-26 సంవత్సరానికి చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లొమా మూడేళ్ల కోర్సు కు (60) సీట్లుకేటాయించినందున అర్హులైన వారు ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు పి.చౌడేశ్వరి సోమవారం కోరారు. పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, అర్హత ఆసక్తిగల విద్యార్థులు 2025, ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగుయూనివర్సిటీలో గల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు హిమజాకుమార్, ఓఎస్డి సెల్ నెంబర్ 9030079242 ద్వారా సంప్రదించాలని కోరారు.

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 5వ తేదీ నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి జితేందర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే పరీక్షలకు ప్రథమ సంవత్సర విద్యార్థులు 4251 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు 4694మంది మొత్తంగా 8945మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల కొరకు మొత్తం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పరీక్షా కేంద్రాలలో సీనియర్ పర్యవేక్షకులు, శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బందం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు అదేవిధంగా సిట్టింగ్స్ స్క్వాడ్ కూడా నియమించమన్నారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు తమహాల్ టికెట్లను బిఐఈ లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెల్ ఫోన్లు గాని ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరిసరాల్లోనిజిరాక్స్ సెంటర్లను మూసి వేయించడం జరుగుతుందన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా అన్ని విధాల ఏర్పాట్లు చేపట్టామన్నారు.

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ వసంత



నవతెలంగాణ-పాలకుర్తి

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి, మండల టార్గెట్ను పూర్తిచేయాలని డిఆర్డిఓ పిడి వసంత ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వసంత మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు హాజరయ్యే కూలీలకు రూ.300 వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కొలతల ప్రకారం పనులను కూలీలతో చేయించాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి గ్రామంలో 50 నుండి 60 మంది కూలీలతో ఉపాధి హామీ పనులు చేయించాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరంలో పనిదినాలను పూర్తి చేసుకునేందుకు కూలీలను ప్రోత్సహించాలని సూచించారు. పనులను గుర్తించినర్సరీలలో పనులు చేయించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేందుకు కూలీలను గ్రామ గ్రామాన ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంపీఓ రవీందర్, ఈసీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చెన్నూరు విద్యార్థులు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన విద్యార్థులు అంతర్జాతీయ షాటో కాన్ కరాటే పోటీల్లో ప్రతిభను కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారని బోడుప్పల్ షాటోకాన్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ తెలిపారు. సోమవారం కరాటే క్లబ్ నిర్వాహకులు లావణ్య, క్లబ్బు ఫౌండర్ డైరెక్టర్ నగేష్‌లతో కలిసి నవీన్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన పెద్ది గౌతమి లక్ష్మణ్ దంపతుల కుమార్తె హర్షిణి, కుమారుడు ఉజ్వల్ హైదరాబాద్ బోడుప్పల్‌లో చదువుతున్నారని తెలిపారు.ఇటీవలే తమిళనాడు రాజధాని చెన్నైలో గల ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ లో జరిగిన అంతర్జాతీయ షాటో కాన్ కరాటే పోటీల్లో ప్రతిభను కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారని తెలిపారు. కరాటే పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు బోధి వరల్డ్ రికార్డ్ ప్రశంసా పత్రాలను అందుకున్నారని తెలిపారు. కరాటే పోటీల్లో ప్రతిభను కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డులు స్థానం సంపాదించడం అభినందనీయమన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం పట్ల ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.


ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



నవతెలంగాణ-జఫర్‌గడ్

ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలను రాయాలని అవోపా మండల శాఖ అధ్యక్షులు సురేష్ సూచించారు. మండలంలోని టీబీ తండా శివారులో గల మా ఇల్లు ప్రజాధరణ ఆశ్రమంలోని ఇంటర్, టెన్త్ చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఆవోపా మండల శాఖ పరీక్షల మెటిరీయల్ ను అందచేసింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు గాదె ఇన్నయ్య పుష్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవోపా అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఎవరైతే సమయాన్ని వృథా చేయకుండా ఇష్టపడి చదువుతారో వారే విజయపథానికి చేరుకుంటారని, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా పరీక్షలను రాయాలని సూచించారు. ఆశ్రమ నిర్వాహకురాలు గాదె పుష్ప మాట్లాడుతూ ఆశ్రమంలోని విద్యార్థులకు ఆవోపా మండలశాఖ వారు ప్రతి ఏడాది పరీక్షల మెటీరియల్ ను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా ఉపాధ్యక్షులు బెలిదె చందర్, దొడ్డ రాజ్ కుమార్, దాంశెట్టి సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్, బజ్జూరి సంతోష్, బజ్జూరి సుధీర్, బెలిదె హరిశంకర్, పట్బూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్థానిక ఎస్సీ బస్తీలో తాటికొండ ఎర్ర నర్సయ్య మరణించగా, సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ యువ నాయకులు సింగపురం ఇమ్మానుయేల్ రాజ్ పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. నిరుపేద కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య, మాతంగి కుమార్, మారపాక శేఖర్, ప్రత్యూష్, జిల్లా కార్యదర్శి మౌనిక, మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, ఐలపాక భూషణం, తదితరులు పాల్గొన్నారు.

నీట్ 2025 పరీక్ష నిర్వహణకై కేంద్రాలను గుర్తించండి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మే 4న జరిగే జాతీయఅర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025కి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ ఆదేశించారు. నీట్-2025 నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల ఎంపికపై, వసతి సౌకర్యాల గురించి సోమవారం కలెక్టరెట్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న జరిగే నీట్‌పరీక్ష కోసం జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ముందుగా కనీసం 20 గదులు ఉండే ప్రభుత్వ పాఠశాలలనుగాని, కళాశాలలనుగాని ఎంపికచేయాలని డిఈఓను ఆదేశించారు. మొత్తం 4 కేంద్రాలు అవసరమని, విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్,తాగు నీరు, సీసీటీవీ లు,వికలాంగ అభ్యర్థులు వచ్చేందుకు ఇబ్బంది లేనటువంటి సరైన సదుపాయాలు గల 4 కేంద్రాలను గుర్తించి క్షేత్ర స్థాయిలో కూడా పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏ. ఓ మన్సూర్,డి ఈ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్



నవతెలంగాణ-జనగామ

- టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి
- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య

రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడేఏకైకసంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్రప్రధాన కార్యదర్శి బీ.బసవపున్నయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో ఆ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లాసభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. అక్రిడేషన్ కమిటీ సభ్యుడు భాస్కర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బొక్కదయాసాగర్,వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించితీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదేబాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో నెం.239 సమీక్షపేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రి య ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్‌యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కొలుపుల వివేకానంద, జిల్లా కార్యదర్శి పి.గోపాల్, నాయకులు సత్యనారాయణ, ఐలయ్య,రాజేందర్, వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజలకు పోలీసులు జవాబుదారీగా ఉండాలి

- డీసీపీ రాజమహేంద్రనాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజలకు పోలీసులు జవాబుదారీగా ఉన్నప్పుడే పోలీసులపై ప్రజలకు నమ్మకంకలుగుతుందని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. సోమవారం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌ను డిసిపి సందర్శించి పరిశీలించారు. ఫిర్యాదుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని అన్నారు. నేరాల నివారణ పట్ల ప్రత్యేక దష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలతో పోలీసు సిబ్బంది మమేకం కావాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను డిసిపి సందర్శించి పరిశీలించారు. విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థినిలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. ఈనెల 6 నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన డిసిపి రాజమహేంద్రనాయక్ విద్యార్థినీలకు దుస్తులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐలు దూలం పవన్‌కుమార్, ఎం.లింగారెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎండిన పంటలను సర్వేచేసి నష్టపరిహారం అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య




నవతెలంగాణ-జఫర్‌గడ్

ఎండిన పంటలను సర్వే చేసి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసిల్దార్ అనిల్‌కు ఎండిన పంటలకు నష్టపరిహారం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ జఫర్‌గడ్ మండల రైతాంగం ఎప్పటికీ కరువుకాటకాలతో ఇబ్బందులు పడుతుంటారన్నారు. గత ఐదారేళ్లుగా వర్షాలు సక్రమంగా కురవక భూగర్భ జలాలు అడుగంటి పోయాయని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక సందర్భాలుగా దేవాదుల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని తహసిల్దార్‌కు వినతి పత్రాల ద్వారా తెలియజేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా మండలంలోని రైతులు వేసిన వరి పంటలు మొత్తం ఎండిపోయి తీవ్రంగా నష్ట పోయారన్నారు.

ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా అంచనా వేయించి ఎకరానికి రూ.50వేల చొప్పున రైతాంగానికి అందించి ఆదుకో వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రై తాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్ ,కాట సుధాకర్, శీను, పెద్ద రాములు ,తదితరులు పాల్గొన్నారు.

పదిలో మెరిసేందుకు సమయపాలనతో ముందుకు సాగాలి

- ఒత్తిడిని అదిగమిస్తేనే అనుకున్నది సాధ్యం
- వ్యక్తిత్వ వికాస నిపుణులు జి.విజయ్ కుమార్





నవతెలంగాణ-పాలకుర్తి

తెలుగు రాష్ట్రాలలో త్వరలో ప్రారంభం కానున్న పదవతరగతి పరీక్షలు. విద్యార్థి దశలో కీలకమైన ఘట్టమని, విద్యార్థులు మొదటి సారిగా రాసే బోర్డు పరీక్షలు, విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే దశగా కూడా వీటిని పరిగణించ వచ్చునని వ్యక్తిత్వవికాస నిపుణులు జి.విజయ్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. సోమవారం విజయ్‌కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష దశలో చాలా మంది విద్యార్థులు ఒత్తిడికి లోనై ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి ఆందోళన చెందుతుంటారని అన్నారు. సరైన క్రమశిక్షణ, ఏకాగ్రతతో, ప్రణాళిక బద్ధంగా చదివితే విద్యార్థులు మంచి ఫలితాలను పొందవచ్చునని వివరించారు. పరీక్షలకు సిద్ధం అవ్వాల్సిన విధానం, సమయ పాలన ప్రతిరోజు చదువుకోవడానికి విద్యార్థులు ఒక సమయ పట్టిక రూపొందించుకోవడం మంచిదన్నారు. ముఖ్యమైన పాఠాలకు ఎక్కువ సమయం కేటాయించి ప్రతీ విషయం సమగ్రంగా చదవాలన్నారు. పరీక్షా సమయంలో సెల్ ఫోన్, టీవీ, కంప్యూటర్ వంటి వాటి వైపు దష్టి మరల్చకుండా చూసుకోవాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. పరీక్షల ముందు సిలబస్ ను పూర్తిగా అధ్యయనం చేయాలి, ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దష్టి పెట్టాలి, గత సంవత్సరాల ప్రశ్నా పత్రాలను పరిశీలించి తరువాత వచ్చే ప్రశ్నలను అంచనా వేసుకోవాలి. మానసికంగా ఉండేందుకు ప్రతీ రోజు కనీసం 6-8 గంటలు నిద్రపోవడం వంటివి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి ఒత్తిడిని తగ్గిస్తాయి. నోట్స్ తయారి, రివిజన్ స్వతహాగా ముఖ్యమైన అంశాలపై చిన్న నోట్స్ తయారు చేసుకోవడం చదవడాన్ని మరింత సులభతరం చేస్తుందని వివరించారు. చివరి నిమిషం వరకు కొత్త విషయాలు చదవకుండా రివిజన్‌పై దష్టి పెట్టాలన్నారు. సరైన ప్రణాళిక, ధైర్యం, సమయ పాలనలతో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందవచ్చు. ఆత్మవిశ్వాసంతో ప్రయత్నించు, అనుకున్నది సాధించు అభ్యాసమే ఆయుధం, ఆత్మవిశ్వాసమే విజయ రహస్యమని విజయ్ కుమార్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు.

గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలని సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-జనగామ

గోదావరి నీటి ద్వారా చెరువుకుంటలను నింపి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులతో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జనగామ తహసిల్దార్ హుస్సేన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ బొమ్మకూరు రిజర్వాయర్ నుండి దేవాదుల కలువల ద్వారా మండలంలోని గ్రామల చెరువులు, కుంటలు నింపాలన్నారు. గతంలో పలు మార్లు చెరువులు,కుంటలు నింపాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. దీంతో ముందు చూపు లేకుండా వ్యవహరించడం వలన రైతు పంటలకు నీళ్ల లేకుండా పోయాయన్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో రైతుల పంటలు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే బొమ్మకురు రిజర్వాయర్ నుండి నీటిని తీసుకువచ్చి చెరువు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. అలాగే ఎండిన పంటలను పరిశీలించి అంచనా వేసి ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్,సుంచువిజేందర్,బానోతు ధర్మబిక్షం, రామావత్ శంకర్ పాల్గొన్నారు.

అర్చక, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- అర్చక, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ శర్మ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వనపర్తి జిల్లా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డిని డివిఆర్ శర్మ కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సోమవారం డివిఆర్‌శర్మ మాట్లాడుతూ ఆలయాలు పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని సీఎం దష్టికి, సి ఎస్ శాంత కుమారిల దృష్టికి తీసుకువెళ్లామన్నారు.సమస్యలను పరిష్కరించేందుకు దష్టి పెడతామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ,రాజీవ్ శర్మ,శ్రీకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహాన్ని విస్మరిస్తే అనర్థాలే



నవతెలంగాణ-పాలకుర్తి

మధుమేహ వ్యాధిని నిర్లక్ష్యంగా విస్మరిస్తే అనర్థాలే ఎక్కువగా ఉన్నాయని మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ మాచర్ల బిక్షపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓంసార్ ఆసుపత్రిలో డాక్టర్ కల్నన్ బిక్షపతి మాట్లాడుతూ ఊబకాయం ఉన్నవారికి, ఎక్కువగా బేకరీ, హోటళ్లు, జంక్ ఆహారపదార్థాలు తీసుకున్న వారికి, వ్యాయామం చేయని వారికి మధుమేహ (షుగర్) వ్యాధి వస్తుందని వివరించారు. ఆరోగ్యకరమైన జీవనం కోసం తక్కువ ఆహారం తీసుకోవడం, ఎక్కువగా వ్యాయామం చేయడం, డాక్టర్ సలహాలు తీసుకోవడం వల్ల షుగర్ వ్యాధిని కట్టడి చేయవచ్చని తెలిపారు. షుగర్‌ను అశ్రద్ధ చేయకూడదని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం అని వివరించారు.

ఆట వస్తువులు బహూకరణ



నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని మచ్చుపహాడ్ లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెర నల్ల యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువులను బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆటలు ఆడుతూనే దఢంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. రీజన్ మీట్ సర్వీసీర్ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి విద్యార్థులకు రాబోయే జూన్ నెలలో ప్రతి విద్యార్థికి స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేస్తానన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం గోపాల్‌రెడ్డి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ రేపూరి రమణరెడ్డి, పట్ల రవీందర్‌రెడ్డి, సుభాష్, పాస్ట్ రవినాయక్, గోపగోని విజయకుమార్, నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని అయ్యంగారి పల్లి శివారు బాబునగర్ తండాకు చెందిన యువతి సోమవారం హైదరాబాద్‌లో అనుమానాస్పదంగా మృతి చెందడంతో బాబునగర్ తండాలో విషాదం నెలకొంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం బాబు నగర్ తండాకు చెందిన నునావత్ చలపతికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె సంధ్య హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుందని తెలిపారు. సికింద్రాబాద్ లో గల పాసిగుట్టకమాన్ సమీపంలో నివాసముంటు ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తుందన్నారు. అనుమానాస్పద స్థితిలో గదిలో మృతిచెంది ఉందని అక్కడి స్థానికులు సంధ్య తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారని తెలిపారు.అనుమానస్పద మతికి కారకులైన వారిని శిక్షించాలని గిరిజనులు డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం

నవతెలంగాణ-పాలకుర్తి

పాఠశాల అభివద్ధికి పూర్వ విద్యార్థుల కషి అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో 2004-05 లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు సోమవారం ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయ మన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. పాఠశాల అభివద్ధికి పూర్వ విద్యార్థులు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పుస్కూరి రమేష్, పూర్వవిద్యార్థులు కారుపోతుల రాకేష్, నాగరాజు , యాకన్న, నామాల యాకన్న, రావులయాకన్న, బండారు లావణ్య, జోడు అజయ్, రావుల పుష్ప,నీరజ, మూలస్వప్న, సైదులు, ప్రవీణ్ జితేందర్, రాచకొండ స్వప్న, మహేందర్, ఉపేంద్ర, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గుడికుంట గ్రామానికి చెందిన బానోతు బాలు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో సోమవారం మండల మాజీ ఎంపీటీసీలు బాలు నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులు బానోతు యాకూబ్‌నాయక్, బానోతు క్రాంతి లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ గూడ దామోదర్, మాజీ ఎంపీటీసీలు చిదురాల ధనుంజయ, దేవసాని కపాకర్, చీమల బావి తండా బిఆర్ఎస్ అధ్యక్షులు జరుపుల కోటేశ్వర్ నాయక్, బిఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నాగారం నల్లకుంట చెరువులోకి గోదావరి జలాలు



నవతెలంగాణ-లింగాలఘణపురం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు నాగారం నల్లకుంట చెరువు లోకి గోదావరి జలాలు పుష్కర కాలం తర్వాత రావడం శుభపరిణామం అని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిఅన్నారు. సోమవారం మండలంలోని నాగారంలో కాంగ్రెస్ నాయకులు గుడి వంశీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్, మాజీ సర్పంచ్ బొట్ల భాస్కర్ కలిసి నల్లకుంటచెరువును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలం నాగారంలోని నల్లకుంట చెరువుకు అశ్వారావుపల్లి కుడికాలువ గత 12 ఏళ్ల క్రితం మంజూరైనప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యంతో నేటి వరకు సాగుకు నీరు అందకపోగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో మండలంలోని కుడికాలువకు సంబంధించిన అన్ని ఉపకాలవలు మరమ్మత్తు చేయించి ఇవాళ అశ్వరావుపెల్లి కుడికాలువ కింద ఉన్న మండల పరిధిలో ఉన్న అన్నిగ్రామాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడికల్ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ మూర్తి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ నీలం మోహన్, మాజీ ఎంపీటీసీ మార్పు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మిద్దెపాక నగేష్, దూసరి గణపతి, పి ఎస్ ఎస్ డైరెక్టర్ వేముల కష్టారెడ్డి, దామెరా నాగరాజు, చిటకోరు సంపత్, బుసిగంపల ఆంజనేయులు, దేవరాయ రాజు, దండు జయచందర్, దండు ఉపేందర్, దండు సిద్దులు, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ మొటికే శ్రీశైలం, బొట్ల చంద్రయ్య, గొల్లపల్లి రమేష్ , కడప దాస్ కరుణాకర్,గిరి గణేష్,ఉప్పల రాజు, లవకుమార్, నరేష్ ఉన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



నవతెలంగాణ-పెద్దవంగర:
మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈవో ఐశ్వర్య, ప్రధానోపాధ్యాయులుగా ముకేష్‌లు వ్యవహరించి అలరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థి దశలో 10వ తరగతి ఎంతో కీలకమని, రాబోయే వార్షిక పరీక్షల్లో పది జీపీఏ లక్ష్యంగా చదువుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.రమేష్, కోటేశ్వర్, సురేందర్, యాకన్న, శివకుమార్, యుగేందర్, రమేష్, మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

తునికాకు రోలింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ-గార్ల:
ఆదివాసి ప్రజలకు జీవనోపాధి గా ఉన్న తునికాకు టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల జీవనాధారమైన రెండవ పంట తునికి ఆకుపంటని ప్రభుత్వం నిర్లక్ష్య ఫలితంగా టెండర్ల పనులు సకాలంలో ప్రారంభించకపోవడంతో ఆదివాసులు నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 చొప్పున చెల్లించాలని, తునికాకు ఆకు సేకరణ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ సంజీవకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరభద్రం, మనోహర్, రవి, గణేష్, శంకర్, సీతారాం, మానియా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరేది..?



- ముళ్ల పొదలతో నిండిపోయిన ఎస్సారెస్పీ కాలువలు
- చివరి ఆయకట్టు వరకు నీరందించాలి
- రైతుల విన్నపం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్
యాసంగి పంటకు మార్చి నెల కీలకం. ఈనెల రోజులు పంట ఎండిపోకుండా కాపాడుకుంటే రైతులకు పంట చేతికి వచ్చినట్లు. ఈ నెల రోజులు ప్రభుత్వం పంటలకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ఎస్సారెస్పీ స్టేజ్- 2 పరిధిలో డీబీఎం 60 ప్రధాన కెనాల్, ఉప కాలువలు లైనింగ్ లేక కంప చెట్లు కాలువ నిండా పెరిగాయి. తొర్రూర్ డివిజన్ నెల్లికుదురు, తొర్రూరు మండలం ప్రధాన కాలువల లైనింగ్ చేపట్టి ఆధునికీకరించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

సాగునీటిని ప్రవాహం అత్యధికంగా పెంచాలి..

సాగునీరును ప్రధాన కాలువకు 2000 క్యూసెక్కుల నీరును పెంచాల్సిన అధికారులు ప్రవాహం నీటి వేగం తక్కువగా ఉండడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు చేరక రైతుల పంటలు ఎండిపోతున్నాయి. దీనికి తోడు వేసవికాలం ప్రారంభం కావడంతో ఎండవేడికి తేమ లేక పంటలు ఎండిపోతున్నాయి. నీటి ప్రవాహం అత్యధికంగా పెంచడం వలన చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని మండలంలోని నెల్లికుదురు, తొర్రూరు, చింతలపల్లి తదితర రైతులు కోరుతున్నారు.

చివరి కాలువ వరకు ఇంకా నీరందలే..



డీబీఎం 48 10/ఆర్/1 ద్వారా మా గ్రామానికి రత్తీ రాంతండా గ్రామం గుండా మా గ్రామానికి ఎస్సారెస్పీ నీరు చేరుతుంది. ఎన్నిసార్లు నీరు వచ్చినా మా చివరి ఆయకట్టు వరకు చేరలేదు. ఎస్సారెస్పీ కాలువలు సరిగా లేకపోగా ముందు వరస ఉన్న రైతులు తూములను చెడగొట్టడంతో ఇంతవరకు మా ఆయకట్టుకు నీరు అందలే ప్రభుత్వం, ఎమ్మెల్యే ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామానికి రైతులకు సాగునీరందించాలి.
-గాండ్ల సుధాకర్, రైతు రామన్నగూడెం

పంటలకు సాగునీరు చివరి వరకు అందించాలి..



తొర్రూర్ మండలంలోని చింతలపల్లి శివారు హచ్చు తండాకు చెందిన డీబీఎం-59 కాలువ ద్వారా మా గ్రామానికి ఇంతవరకు ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అంది స్తున్నప్పటికీ మాకు ఇంతవరకు మా గ్రామానికి చేరలేదు. కాలువ పక్కకు ఉన్న రైతులు ముందు వరస ఉన్న చింతలపల్లి రైతులకే అందు తున్నాయి. చివరి వరకు ఉన్న మాకు సాగునీరు అందించాలి. ఈనెల రోజులు పంటలకు కీలకం. ఇప్పుడు సాగునీరు అందితేనే పంటలు చేతికి వస్తాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి మాకు సాగునీరు అందించాలి..
-బానోతు సజ్జన్, హచ్చు తండా

పన్ను పోటు..!



- తొర్రూర్‌లో అడ్డగోలుగా పెరిగిన ఆస్తి పన్ను
- భువన్ సర్వే తీరుపై సర్వత్రా నిరసన..
- రాష్ట్రమంతా పెరిగిందంటున్న అధికారులు

నవతెలంగాణ-తొర్రూర్
మున్సిపాలిటీలలో ప్రభుత్వం ఇచ్చిన మూడు సంవత్సరాల రాయితీ గడువు ముగిసిపోవడంతో అన్ని గృహాల పన్నును సమానంగా చేయాలని నిర్ణయించారు. దీంతో ప్రభుత్వం భువన్ సర్వే చేపట్టింది. సర్వే నిమిత్తం వచ్చిన సిబ్బంది నెలల తరబడి మున్సిపాలిటీలోనే ఉండి ప్రతి ఇంటి కొలతలను తీసి ఆన్‌లైన్ యాప్‌లో నిక్షిప్తం చేశారు. దీంతో ఉన్న కొలతలు, వస్తున్నా ఇంటి పన్నుకు మార్పులు చేసి కొత్త పన్నును విధించాలని నిర్ణయించింది. ఇతర మున్సిపాలిటీలలో భూముల విలువ, నిర్మాణ విలువ అంతంత మాత్రంగా ఉండడంతో ప్రజలు అంతగా పట్టించుకోలేదు. అదే తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో భూముల విలువలు, రిజిస్ట్రేషన్ ఫీజుల విలువలు అధికంగా ఉండడంతో భువన్ సర్వే ఆధారంగా పన్నులు అమాంతం పెరిగిపోయాయి. 2024-25 సంవత్సరం పన్నులలోనూ ఆరు నెలల వరకు పాత పన్ను ఉండగా, మిగిలిన ఆరునెలలకు మాత్రం కొత్త పన్ను వచ్చింది. సంవత్సరం పన్ను మొత్తం చెల్లించిన వారికి సైతం కొత్తగా పెరిగిన మొత్తం బకాయిలుగా మారుస్తుంది. దీంతో ఆయా గృహాల యజమానులు ఒకేసారి అంతలా పన్నులు పెరగడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. 2019 మున్సిపల్ చట్టం ప్రకారం ఇంటి పన్నులను మదింపు చేసే సమయంలో తమకు నోటీసులు ఇవ్వడం, ఆక్షేపణలను నమోదు చేయలేదని పలువురు పేర్కొంటున్నారు. పెరిగిన పన్నులను వెంటనే చెల్లించాలని సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని చెబుతున్నారు.

కోర్టు తీర్పుకు విరుద్ధం



ఆస్తి పన్నును అధికారులు, ప్రభుత్వం ఏకార ణాలతోనైనా సంవత్సరం వారిగా పెంచకపోతే అది వారి తప్పుగానే పరిగ ణించాలని కోర్టు గతంలో పలు కేసులలో పేర్కొంది. పెంచే సమ యంలో ఉన్న పన్నును రెట్టింపు కంటే అధికంగా పెంచ కూడదనే తీర్పులు కూడా ఉన్నాయి. వాటికి విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఐదింతల మేర పన్ను పెంచడం దారుణం. ఈవిషయంలో మరో మారు కోర్టును ఆశ్రయి ంచేందుకు ప్రజలు సిద్ధమ వుతున్నారు.
-దొనక దర్గయ్య, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి

ఇన్ని రేట్లు పెంచడం సరికాదు



గృహాలకు ప్రస్తుతం ఉన్న పన్నుకు ఐదు రేట్లు పెరగడం బాధాకరం. ఒకేసారి ఇన్ని రేట్లు పెంచడం సరికాదు. ఒక్కొక్కరికి ఐదు రెట్ల మేర పన్ను పెరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మధ్య తరగతి ప్రజలపై ప్రభావం తీవ్రంగా ఉంది. ఏమైనా ఆక్షేపణలు ఉంటే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఈవిషయాన్ని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతాం. పెంచిన పన్నులను ప్రభుత్వం పున రాలోచన చేసి తగ్గించాలి.
-మహమ్మద్ యాకూబ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

పెంచిన పన్నులు తగ్గించండి



ప్రభుత్వం ఒకేసారి ఐదు రెట్లు ఇంటి పన్ను పెంచడం వ్యాపారస్తులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. వ్యాపారాలు లేక వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పెంచిన ఇంటి పన్ను తగ్గించాలని స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్‌లకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశాం. అధిక పన్నులు తగ్గించాలి.
-మచ్చ సురేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు

అభ్యంతరాలు ఉంటే మరోసారి తనిఖీ



గతంలో రాష్ట్ర ప్రభుత్వం మున్సి పాలిటీలలో ఉన్న పన్నుల వ్యత్యాసాలను గమనించింది. గ్రామ పంచాయతీల కాలంలో జరిగిన పొర పాట్లను సరిచే యాలని నిర్ణయించింది. అందరికీ ఒకే విధంగా పన్నువేయాలని నిర్ణయించింది. భువన్ సర్వే చేపట్టింది. అన్ని మున్సి పాలిటీలలో కొత్త పన్ను విధానం అమలులోకి వచ్చింది. ఇక్కడ భూముల విలువలతో పన్నులు అధికంగా రావడం సహజం. మున్సి పాలిటీల పరిధిలో 6590 గృహాలు ఉన్నాయి. అభ్యంతరాలు ఉంటే మరోసారి తనిఖీ చేస్తాం.
-పి.శాంతికుమార్, మున్సిపల్ కమిషనర్

మానుకోట రైల్వేస్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



- రైల్వే అధికారులకు పలు సూచనలు, సలహాలు,
- నాలుగవ నెంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని సూచన

నవతెలంగాణ-మహబూబాబాద్
కొత్తగా వేస్తున్న మూడో రైల్వే లైన్‌కు నాలుగో నెంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ బి.మురళీనాయక్ రైల్వే అధికారులకు సూచించారు. సోమవారం రైల్వే మూడో లైన్ నిర్మాణ పనుల పర్యవేక్షణలో భాగంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మౌళికవసతుల కల్పనపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ రైల్వే మూడో లైన్‌కు మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో నాలుగో ఫ్లాట్ ఫారం తప్పనిసరిగా నిర్మించాల్సిందేనన్నారు. ప్రస్తుతం ఉన్న రెండు ప్లాట్ ఫారాలకు అదనంగా నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయయన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120మీటర్ల బేటీ ఫ్లాట్ ఫారం మాత్రమే నిర్మించి దీనికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడో నెంబర్ ఫ్లాట్ ఫారంపై రైలు ఎక్కాల్సి ఉంటుందన్నారు. వాస్తవానికి 540 మీటర్ల ఫ్లాట్ ఫారం అవసరం ఉంటుందన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయి ఫ్లాట్ ఫారం ఉంటేనే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు ఇబ్బందులు తలెత్తవన్నారు. రోజూ వేలాదిమంది ప్రయాణికులు, లక్షలాది రూపాయల ఆదాయంతో అత్యంత రద్దీగా ఉన్న స్టేషన్‌లో పూర్తిస్థాయి మౌళికవసతుల కల్పన అత్యవసరమన్నారు. రెండునిమిషాలు ఆగే రైలు ఎక్కాలంటే చివరి సెకన్లలో అయినా ఎక్కే అవకాశం కేవలం నాలుగో ఫ్లాట్ ఫారం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అలాగే రైలు వస్తే శ్రీనివాస్ టాకీస్ ఏరియాలో విపరీతమైన రద్దీ ఉంటుందని అదనపు ఫ్లాట్ ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. అదనపు ఫుట్‌ఓవర్ బ్రిడ్జితో పాటు లిఫ్టులు, ఎస్కలేటర్లు, వేయిటింగ్ హాల్ కూడా అవసరమేనన్నారు. మునుముందు మరిన్ని రైళ్లు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్‌గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు నాలుగో ఫ్లాట్ ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ గంటా శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ నాయకులు రామగోని రాజు, శంతన్ రామరాజు, చలమల్ల నారాయణ, మదన్ గోపాల్ లోయ, నర్సింహారావు, సిరిపురం వీరు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- కలెక్టర్‌కు ఉద్యమకారుల వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్
ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా మలిదశ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని రూ.25000 పెన్షన్ ఇవ్వాలని ఉద్యమకారుల సంఘంనాయకులు అహ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నోసార్లు జైలుకు వెళ్లారని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఎంపీ బలరాంనాయక్‌ల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇనుగుర్తి సుధాకర్, దార్ల శివరాజు, హైమద్‌ఖాన్, పుచ్చకాయల రామకృష్ణ, మంగళంపల్లి రాజ్‌కుమార్, సాయి అంబాల కుమార్, తక్కలపల్లి శ్రీనివాస్, చెక్కల అశోక్‌లు పాల్గొన్నారు.

యువత చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలి



నవతెలంగాణ-మహబూబాబాద్
జీవితంలో ఎటువంటి ఆటు పోట్లనైనా తట్టుకునే ధైర్యం ఒక కబడ్డీ క్రీడాకారులకు మాత్రమే ఉంటుందని, యువత చదు వుతోపాటు క్రీడల్లో ముందుం డాలని మహబూబాబాద్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి శ్రీనివాస్ అన్నారు. మండలం గొల్లచర్ల గ్రామంలోని గ్రామపంచాయతీ సెంటర్‌లో కబడ్డీ క్రీడాకారుల సమావేశంలో ముఖ్యఅతిథిగా గంధసిరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మొత్తం యువతీ,యువకుల పైనే ఆధారపడి ఉందన్నారు. కావున యువతీ,యువకులు చదువు, ఉద్యోగాలతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు.. క్రీడలతో మానసిక ఉల్లాసం, మంచి ఆరోగ్యం, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్తులో ఎటువంటి ఆటుపోట్లనైనా తట్టుకునే ధైర్యం ఒక కబడ్డీ క్రీడాకారులకు మాత్రమే ఉంటుందన్నారు. నేటి యువతీయువకులు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించాలని. ఎటువంటి చెడు అలవాట్లకు పాల్పడవద్దని కోరారు. ఈకార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబర్ కొడవండ్ల యాదగిరి, కబడ్డీ రాష్ట్రస్థాయి క్రీడాకారుడు భీమనబోయిన సాగర్, సీనియర్ క్రీడాకారులు గట్టయ్య, గూడూరు శ్రీనివాస్, శెట్టిపల్లి ఉప్పయ్య, భీమనబోయిన శ్రీశైలం, కబడ్డీ క్రీడాకారులు పగిడిపల్లి రామకృష్ణ, సందీప్, రాకేష్, యశ్వంత్, హరీష్, కరుణాకర్, అనిల్, ప్రవీణ్, పవన్, విజయ్, సంతోష్, మాలిక్, సంతోష్, గంధసిరి వాసు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగు నీటి నివారణకు చర్యలు

- ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్
తొర్రూరు మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తొర్రూరు పట్టణంలోని చర్ల బావి హరిపిరాల రోడ్డులోని బావులను సందర్శించి బావ ులను శుద్ధి చేసి పట్టణ ప్రజలకు తాగు నీరు అందించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆదేశించారు. కమిషనర్ చెర్ల బావిని శుద్ధి చేయించి పట్టణ ప్రజలకు అందించడం జరుగుతుంది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూరు మండలంలో వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు వచ్చినా తన దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని కోరారు. వేసవిలో రైతులకు సాగునీరు, తాగునీరు, ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులతో చర్చించి నిరాటకంగా సేవలందించడానికి మీ ఎమ్మెల్యేగా ఎప్పటికీ అందుబాటులో ఉంటానని ఆమె పేర్కొన్నారు.

ప్రజా సేవకునికి జన్మదిన శుభాకాంక్షలు

- నేడు గునిగంటి కమలాకర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-చిన్నగూడూరు
జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ జన్మదిన సందర్భంగా మంగళవారం చిన్న గూడూరు మండల కేంద్రంలోని దాశరథి విగ్రహం ప్రాంగణంలో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తమ అభిమాన నాయకుడికి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచనున్నట్లు అభిమానులు తెలిపారు. ఆదే విధంగా చిన్నగూడూరు, జయ్యారం, గుండంరాజ్‌పల్లీ పదవ తరగతి విద్యార్థులకు, జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ , పెన్నులు అందివ్వనున్నట్లు అభిమానులు తెలిపారు.

లోకల్ బాడి ఎన్నికల్లో పోటికిసై

పది సంవత్సరాల నుంచి ప్రజా క్షేత్రంలో అలుపెరగని నాయకుడిగా కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి ఒక ధైర్యాన్ని ఇచ్చి భరోసాగా నిలిచిన కమలాకర్‌ను చిన్నగూడూరు జెడ్పీటీసీగా కాంగ్రెస్ పార్టీ అవకాశాన్ని ఇవ్వాలని కోరుతున్నారు.

మిర్చి క్వింటాకు రూ.25 వేల మద్దతు ధర చెల్లించాలి



నవతెలంగాణ-గార్ల:
రైతులు ఆరు గాలం కష్టపడి పండించే మిర్చి పంటలకు క్వింటాకు రూ.25 వేల కనీస మద్దతు ధర ఇచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని కోట్యానాయక్ తండా, ముత్తి తండా గ్రామాలలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి సోమవారం మిర్చి కల్లాలను క్షేత్ర స్థాయిలో సందర్శించారు. . ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూక్య శ్రీను, ధరావత్ వెంకన్న, ఇస్లావత్ మంగీలాల్, భూక్య వెంకన్న, రవి, రైతులు ధరావత్ బిక్కు, గుగులోతు సక్కు, భూక్య రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



గంజాయి పట్టివేత..

- ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-గూడూరు
ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో ఇద్దరు వ్యక్తులు గంజాయి రవాణా చేస్తుండగా అరెస్టు చేసినట్లు సీఐ జి.సూర్యప్రకాష్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సీఐ సూర్య ప్రకాష్ వివరాలను వెల్లడించారు ఆదివారం మాచర్ల క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు కేటీఎం ద్విచక్ర వాహనంపై 05.440 కేజీల ఎండు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. గూడూరు మండల కేంద్రానికి చెందిన దామెడ సుజిత్, పొనుగోడు గ్రామపంచాయతీ టేకులతండాకు చెందిన భూక్య మానేష్‌లు తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు ప్రాంతం నుండి గూడూరుకు తీసుకువచ్చి మహబూబాబాద్‌లో అమ్మడానికి వెళుతున్న క్రమంలో వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డట్లు తెలిపారు వారి వద్ద నుండి 05.440 కేజీల ఎండు గంజాయినీ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఁ ఈ సమావేశంలో ఎస్సై గిరిధర్ రెడ్డి , ఎఎస్సై బి.బిచ్యా నాయక్, కానిస్టేబుళ్లు రాజేష్, ప్రణీత్, అప్రు, సుధాకర్‌లు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మరిపెడ



ఈనెల 5 నుండి 26 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ, విద్యార్థులతో పాటు ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. సోమవారం తహసిల్దార్ డి.సైదులు, మరిపెడ ఎస్సై బి.సతీష్‌గౌడ్‌ల తో కలిసి వారు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మరిపెడలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా తాహసిల్దార్ డి.సైదులు మాట్లాడుతూ ఈరెండు పరీక్ష కేంద్రాలలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కళాశాల నిర్వాహకులకు సూచించారు. కట్టుదిట్టమైన బందోబస్తుతో ఏర్పాట్లు ఉండాలన్నారు. పరీక్షలు జరిగినన్ని రోజులు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష జరుగుతున్న ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. వారి వెంట మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రం ఇన్‌ఛార్జ్ నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జ్ మురళి, తదితరులు ఉన్నారు.



ఎల్‌ఆర్‌ఎస్‌పై రిబేట్‌ను సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూర్
ఎల్‌ఆర్‌ఎస్ సంబంధించిన రుసుం ఈ నెల 31 వరకు 25 శాతం రిబేట్ తో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సోమవారం ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించిన 11 మంది ఫీజు చెల్లించి ప్రొసిడింగ్ కాపీ తీసుకెళ్లారని మిగతావారు కూడా చెల్లించి ప్రొసీడింగ్ కాపీ తీసుకోవాలన్నారు. .ఇంటి పన్నులు, నల్లా పన్నులు, దుకాణా లైసెన్స్ ఫీజులు మార్చి 31 లోగా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. మార్చి 31 లోగా ఇంటి పన్నులు చెల్లించాలని అధిక వడ్డీ నుండి విముక్తి పొంది మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని, పన్నులు చెల్లించకుంటే మున్సిపాలిటీ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు. దుకాణా లైసెన్స్ దారులు తమ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలని లేనిఎడల వారికి కూడా అధిక వడ్డీ పడడం జరుగుతుందని తెలిపారు. కావున దుకాణా లైసెన్స్ దారులు తమ దుకాణాల లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. . ఎల్‌ఆర్‌ఎస్ కు సంబంధించి రిబేట్ మార్చి 31 వరకు గడువు ఉందని అప్పటివరకు తమ ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించిన ఫీజును మున్సిపల్ కార్యాలయంలో చెల్లించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-పెద్దవంగర:
మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ (54) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు 50 కేజీల బియ్యం అందజేశారు. కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ తంగెళ్లపల్లి మల్లికార్జున చారి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, దండుగల ఎల్లయ్య, సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రమేష్, చట్టు యాకన్న, బొల్లు స్వామి చరణ్, దూదేకుల సైదులు, ఓర్సు ఎల్లయ్య, పాక అనిల్ కుమార్‌లు కలిసి శ్రీనివాస్ కుటుంబానికి రూ.5500 ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం మార్చి 4, 2025
www.navatelangana.com

పంటలకు ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న 10 రోజులు పంటలకు సాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంటలకు సమృద్ధిగా సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు పరిశీలన, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఐడిఓసి కార్యాలయం నుంచి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్, ఉద్యాన, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వేసవిలో పంటల ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలో పంటలకు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సంక్షేమ వసతి గహాల్లో సౌకర్యాలు పరిశీలన, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు చర్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టే ముఖ్యమైన అంశాలపై అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించాలని, ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.

బైక్ ప్రమాదంలో ముగ్గురు మృతి

సీఐ నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన ఘటన భూపాలపల్లి మండలం రాంపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. సీఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి మండలం రాంపూర్ గ్రామ శివారులో సోమవారం సాయంత్రం రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చి



ఢీకొన్న ప్రమాదంలో మహా ముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన పింగళి రవీందర్‌రెడ్డి, నరసింహారెడ్డిలు, పంబాపూర్ గ్రామానికి చెందిన సతీష్ అనే ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు.

టింబర్ సేల్స్ ద్వారా రూ.6,9500 ఆదాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ రేంజ్ పరిధిలోని గవర్నమెంట్ టింబర్ డిపోలో మహదేవపూర్ ఎఫ్ఆర్‌వో రవి ఆధ్వర్యంలో సోమవారం టింబర్ సేల్ నిర్వహించారు. ఈ సేల్‌కు 10మంది సభ్యులు హాజరవ్వగా 12లాట్‌లు కొనుగోలు చేయబడ్డాయి. మొత్తం సేల్ అమౌంటు రూ.6,09,500గా ఎఫ్ఆర్వో రవిచే ఆమోదం పొందినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

అజాత శత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు 88వ జయంతి ఉత్సవాలను ముద్దులపల్లి గ్రామంలో యూవజన కాంగ్రెస్ నాయకులు పూతల శ్యామ్‌సుందర్, కోరాళ్ల బానయ్య ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా జరిపారు.ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కోరాళ్ల సునీత-సురేందర్ మాజీ ఉపసర్పంచ్ నిట్టూరి సుజాత-రాకేష్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు బాల్నే బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పూతల కాళిదాస్ యువ నాయకులు చల్ల కరుణాకర్‌రెడ్డి, కొట్టే రవీందర్, పోతుల సంపత్, బియ్యని శ్రీకాంత్‌యాదవ్, జాడి మొండయ్య, సల్పాల రవి, పన్నాల దేవేందర్, ఏదునూరి బానేష్, రెడ్డిపల్లి సంతోష్, కరుణాకర్, నరేష్ పాల్గొన్నారు.

కోటగుళ్లను సందర్శించిన

దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కవిత

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను సోమవారం రాత్రి దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కవితను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

తాటి చెట్లను నరికితే ఊరుకునేది లేదు

తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-ములుగు

అనుమతి లేకుండా తాటి మరియు ఈత చెట్లను నరుకుతే చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.జిల్లాలో తాటి ఈత చెట్లను నరికిన వారిపై సెక్షన్ 27 ఆప్కారి చట్టం 1968 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ల పేరుతో తాటి ఈత చెట్లను ఇష్టారాజ్యంగా నరికి వేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై జిల్లాలో ప్రతి గ్రామంలో రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గీత కార్మికులకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని వేడుకున్నారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా తాటి, చెట్లను నరికిన వెంటనే స్పందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు

పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్ అందజేసిన ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట మండల ప్రజా పరిషత్ పాఠశాలకు నేస్తం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు రూ.25000లు విలువచేసే ఆల్ ఇన్ వన్ డిజిటల్ ప్రొజెక్టర్‌ను సోమవారం భోజన విరామ సమయంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల కోసం నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. లక్ష్మీదేవిపేటలోని పాఠశాలకు డిజిటల్ బోధన కోసం ఉపాధ్యాయులు కోరగానే ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు ప్రొజెక్టర్‌ను అందించడం అభినందనీయమన్నారు. ములుగు జిల్లాలో నిరుపేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నాగరాజు చేస్తున్న సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. రానున్న రోజుల్లో వెంకటాపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్నం భోజనం వండిపెట్టె మహిళలకు డ్రెస్‌కోడ్ ఏర్పాటు చేస్తానని, ఇందుకుగాను స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు.



ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు మాట్లాడుతూ లక్ష్మీదేవి పేట పాఠశాల దినదినం అభివద్ధి చెందుతుందని విద్యార్థుల నమోదుకు ఉపాధ్యాయులు ఎంతగానో కషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు శాతం పెంచడంలో కృషి చేస్తున్నారని అన్నారు. అందుకు నిదర్శనమే ఎంపీపీఎస్ లక్ష్మీదేవి పేట పాఠశాల అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎండి సర్వర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజేందర్, మాదిగ కార్యకర్త అలుగోది శ్రీకాంత్, సీనియర్ ఉపాధ్యాయులు సలేంద్రం, సాంబయ్య, అంగన్వాడీ టీచర్ మద్దెల సంధ్య, పాల్గొన్నారు.

ఎన్కపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ఎన్కపల్లి గ్రామంలో సోమవారం ఎస్సై కే పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమానస్పదంగా ఏమైనా కనిపిస్తే వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాహన పత్రాలను పరిశీలించారు. నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామంలో సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యారు. మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు బండి ఇవ్వవద్దని, గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహాదేవపూర్ కాటారం మండలాల పరిధిలో గల అడవులలో పెద్దపులి సంచరిస్తుందని ఫారెస్ట్



అధికారులు గుర్తించినందున గ్రామస్తులు అడవుల్లోకి వెళ్లవద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గుట్కాలను ప్రోత్సహించ వద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, హెడ్‌కానిస్టేబుల్ పున్నం, కానిస్టేబుల్స్ చంద్రమోహన్, తిరుపతి మరియు తెలంగాణ స్పెషల్ పోలీసులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవం

అధ్యక్షునిగా గిరవెన భాస్కర్

నవతెలంగాణ టేకుమట్ల

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అంకుశాపూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గిరవెన భాస్కర్, ఉపాధ్యక్షులుగా మేకల శ్రీకాంత్, కూకట్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా చిలుక రమేష్, సంయుక్త కార్యదర్శిగా బండి కుమార్, మేకల అనిల్, సహాయ కార్యదర్శిగా తిప్పిరెడ్డి రవీందర్ రెడ్డి, పండుగ ఓదెలు, మేకల సురేందర్, కోశాధికారిగా పండుగ అయిలయ్య, ప్రచార కార్యదర్శిగా గుర్రపు సందీప్, ముఖ్య సలహాదారులుగా నందికొండ రామ్ రెడ్డి, పోతనవెన ఐలయ్య, ఎనగంటి రాజేందర్, ఓజ్జా ఐలయ్య, కాసాని మహేందర్, సాదా మహేందర్



ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బందెల నరేష్, మాజీ ఎంపీటీసీ పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పోతనవేన ఐలయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ మారమ్ లింగారెడ్డి, గువ్వడి లక్ష్మణ్, మేకల రాజు, నానవేని కుమార్, పండుగ ఓదెలు, దానవెన రాజు, అంబ్బెంగుల రాజయ్య, మమ్మద్ షౌవుసెన్, ఊటూరి తిరుపతి, ఓజ్జా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడలు

జిల్లా సంక్షేమాధికారి కె శిరీష

నవతెలంగాణ-ములుగు

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో ములుగు జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5,6వ తేదీల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి కె శిరీష తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్, ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల పరిధిలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం పేకాట ఆడుతున్న నలుగురుని అరెస్టు చేసినట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. వివరాల ప్రకారం భూపాలపల్లి సిసిఎస్ నిర్వహించిన రైడ్‌లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 52 పేక ముక్కలు రూ.7100 స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మిరియాల మాధవరెడ్డి. గొర్రె రాజిరెడ్డి. మేడిపెల్లి రాజు. మొలుగూరి సమ్మయ్య లను అరెస్టు చేసినట్లు తెలిపారు.

మాలలు పోరాటం చేయాలి

నవతెలంగాణ-రేగొండ

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకోవడానికి ప్రతి ఒక్క మాల సోదరులు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో మిలిటెంట్ పోరాటం చేయాలని మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నగంటి మధుకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రేపాక గ్రామంలో తెలంగాణ మాల పోరాట సమితి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. మందకష్ణ మాదిగకు భయపడి దడువు పొడిగించామని, మాల ఉపకుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. ప్రత్యక్ష యుద్ధానికి బయటకు రావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలను అణిచివేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జోగుల సమ్మయ్య, నరేందర్, రాములు, అశోక్, గూడెపు సదయ్య, అశోక్ నాలుక అశోక పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

స్త్రీ, పురుష సమానత్వం కోసం ఉద్యమించాలి

నవతెలంగాణ-బయ్యారం:



స్త్రీ, పురుష సమానత్వం కోసం, వెట్టిచాకిరి అణిచివేతకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు తుడుం అనురాధ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం బయ్యారం, గంధంపల్లి గ్రామాలలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మ, రాష్ట్ర నాయకులు తుడుం అనురాధలు మాట్లాడుతూ దేశంలో బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదని, భారత దేశంలో అనేక రాష్ట్రాలలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా మహిళలకు న్యాయం జరిగే పరిస్థితి లేదని వారు తీవ్రంగా విమర్శించారు. కగార్ పేరుతో చత్తీస్‌ఘడ్‌లో ఆదివాసి గిరిజన మహిళల పై అతి దారుణంగా హత్య చేస్తున్నారని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు మహిళలు చైతన్యవంతమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భారతమ్మ, రేణుక, రత్నం, వెంకటమ్మ జగతి, జీవిత, ప్రవళిక, సరేంద్ర, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలు సుమలతకు వీడ్కోలు..

● మునుగొండ ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్వల నందు పనిచేసిన ఒంటెల సుమలత ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే స్పౌజ్ కేటగిరీలో వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మునుగొండ ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. మండల విద్యా శాఖాధికారి కె.యాదగిరి మాట్లాడుతూ సుమలత మేడం, విద్యార్థులకు ఎంతో ప్రేమతో విద్యా బుద్ధులు నేర్పించడం, సులభంగా అర్థమయ్యే విధంగా బోధించడం గ్రామస్థుల మన్ననలు చూరగొందన్నారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ పాఠశాల ఉపాధ్యాయులు గోపి, స్వరూప, హరికృష్ణ, కష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణతో పాటు పాఠశాల సిబ్బంది శోభ, జ్యోతి రమ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఉన్నత పాఠశాలలో శ్రీ రాఘవ విద్యానికేతన్ 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులైన కుదురుపాక రాజేందర్, రాచకొండ రామచంద్రయ్య, రేపాల యాదయ్య, చింతకుంట్ల కోటిరెడ్డి, రత్నం భాస్కర్, షేక్ జానీ, డి.ఉపేందర్, సీహెచ్.సతీష్‌ల ఆధ్వర్యంలో రూ.5000 విలువైన పదవ తరగతి పరీక్షా సామాగ్రి విద్యార్థులకు అందించారు. సోమవారం ఎగ్జామ్ ప్యాడ్స్, బ్లూ పెన్స్, బ్లాక్ పెన్స్, పెన్సిల్స్, స్కేల్స్, ఎరేజర్స్, షార్ప్‌నర్స్, హాల్ టికెట్ కవర్ కిట్ లను మరిపెడ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర అనంత రావు, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం నందిగామ జనార్ధనాచారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా, అనిత, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్

యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్

నవతెలంగాణ-తొర్రూర్

నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న కొమ్ము యాదమ్మ పై దాడి చేసిన సింగారపు కవిత పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ అన్నారు. సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఉదయం నిద్ర లేచింది మొదలు ఐదు గంటల నుండి రోడ్డుపైన ఉన్న చెత్త ఊడవడం, పందులు, కుక్కలు చచ్చిన కళేబరాలను తొలగించుటలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎనలేనిదని అటువంటి పారిశుధ్య కార్మికులపై చేయి చేసుకుని రక్తం వచ్చేటట్టు కొట్టిన సింగారపు కవిత పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కులగణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధ్యాయులకు ఉద్యోగులకు కుల గణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సోమవారం మహబూబాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన స్థానిక టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6వ తేదీ నుండి 20వ తేదీ వరకు కులగణన సర్వే నిర్వహించబడిందని, దానికి సంబంధించిన డాటా ఎంట్రీ ప్రక్రియ కూడా పూర్తి అయిందన్నారు. ఇంతవరకు కులగణన సర్వే చేసిన ఎన్యుమరేటర్స్, సూపర్‌వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించనందున తక్షణమే అధికారులు రెమ్యూనరేషన్ చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి మహబూబాబాద్, కురవి మండలాల ప్రధాన కార్యదర్శులు సారెడ్డి లింగారెడ్డి, ఓదెల శివకుమార్, టీపీటీఎఫ్ మండల కమిటీ సభ్యులు గోనిగంటి శ్రీనివాస్, కోడూరి శ్రీనివాస్, గోనే కార్తీక్‌లు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



ఈనెల 5వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ కోడి చింతల రాజు, ఎస్సై చిర్రా రమేష్‌బాబులు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించే స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. ఇంటర్ బోర్డు పరీక్ష నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరిగకటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఉన్నారు

వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

● ఘనంగా 23వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ భూ నీలా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ, వికాస తరంగిణి శాఖల ఆధ్వర్యంలో 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా ఆదివారం రాత్రి నిర్వహించారు. స్థానాచార్యులు ఓలేటి యాదగిరాచార్యులు, ప్రధానార్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యుల వేద మంత్రములతో ఘనంగా బ్రహ్మోత్సవాలు జరిగాయి. సాయంత్రం 7 గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిగింది. ఈభక్తులను ఉద్దేశించి ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు గీతా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం మరువలేనిదన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వివాహ తంతును వేదోక్తంగా చేపట్టి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి, డాక్టర్ కె.యాదగిరిరెడ్డి, ఎన్.కృష్ణమూర్తి, వెంకటరెడ్డి, కె.శ్రీనివాస్ కె.ప్రభాకర్ గీతారెడ్డి, శారద, లక్ష్మి, ప్రసూన, రేణుక, విజయలక్ష్మి శశికళ, గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రానికి చెందిన ఆకుల నరసమ్మ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని సందర్శించి రూ.నాలుగు వేలు ఆర్థికసాయంగా అందించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుతోట సతీష్ తెలిపాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతిచెందిన కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వెన్నం క్రాంతిరెడ్డి, కుమ్మరి కుంట్ల మౌనేందర్, కొంపల్లి శ్రీశైలం యాదవ్, గొట్టుముక్కల నరేందర్‌రెడ్డి, రావుల సతీష్, బొల్లు లింగమూర్తియాదవ్, గంగరాజు తదితరులు ఉన్నారు.



క్రికెట్ టీంకు జెర్సీ అందజేత

నవతెలంగాణ-పెద్దవంగర:

మండలంలోని చిట్యాల క్రికెట్ క్రీడాకారులకు దాత గోమాత ఫర్టిలైజర్ అధినేత గుంటుక వెంకన్న రూ.15 వేలు తన సొంత డబ్బులతో క్రీడాకారులకు సోమవారం జెర్సీ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. గ్రామీణ క్రీడలకు తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. క్రికెట్ టీం కెప్టెన్ గజ్జి సందీప్ మాట్లాడుతూ గ్రామ దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువస్తామన్నారు. దాత జెర్సీ బహూకరించడం పట్ల సీనియర్ క్రీడాకారుడు రాపోలు సోమేశ్వర్, పాలవెల్లి సోమేశ్వర్, సతీష్, వల్లపు నాగరాజు, పాలవెల్లి, నరేష్, నిమ్మల వీరస్వామి, అనపురం ఉపేందర్, ఆవుల మహేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

తునికాకు సేకరణ ప్రభుత్వం చేపట్టాలి

నవతెలంగాణ-బయ్యారం:

తునికాకు సేకరణను ప్రభుత్వమే చేపట్టాలని అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు సంఘం రాష్ట్ర నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎం.యాకన్న, మండల కార్యదర్శి తోకల వెంకన్న, మండల కార్యవర్గ సభ్యులు గుండెబోయిన లింగమల్లు, నరాల ఐలయ్య, విరబోయిన ఐలయ్య, మింగు భగవాన్, మహమ్మద్, తుడు వీరభద్రం, భీముడు, శ్రీను, వల్లాల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

